


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 25, అక్టోబర్ 2024 16 పేజీలు


## అమ్మ ఆదర్శపాఠశాల అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేయాలి



16లో.. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా



## ధాన్యం కొనుగోళ్లకు
# 20 వేల కోట్లనిధులు

- వానాకాలం సీజన్లో రికార్డు స్థాయి ధాన్యం దిగుబడి
- 150 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా
- సన్నాలకు ప్రోత్సాహకంగా 500 బోనస్
- సాగునీటి రంగానికి 28,000 వేల కోట్లు
- జనవరి నుండి తెల్లరేషన్ కార్డుదారులకు సన్న బియ్యం
- వెల్లడించిన మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి

**ప్రభాతవార్త , వరంగల్ బ్యూరో:** ధాన్యం కొనుగోళ్లకై 20 వేల కోట్లు నిధులు కేటాయించినట్లు ఈ వానాకాలం సీజన్లో రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడి వస్తుందని 150 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా వేసినట్లు, సన్న రకం ధాన్యానికి 500 రూపాయలు బోనసిస్తున్నట్లు రాష్ట్ర నీటిపారుదల శాఖ, పౌర సరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం, ఆనకట్టలు ఆధునీకీకరణ పురోగతిలో ఉన్నాయన్నారు. ప్రతి సంవత్సరం సాగులోకి కొత్త ఆయకట్టు వస్తుందన్నారు.ఐదేళ్లలో సాగులోకి 30 లక్షల ఎకరాల ఆయకట్టు రానున్నట్లు తెలిపారు. జనవరి నుండి తెల్లరేషన్ కార్డు దారులకు సన్న బియ్యం ఇవ్వనున్నట్లు ఆహార భద్రత కింద ఆరు కిలోల బియ్యం ఇవ్వనున్నట్లు తెలిపారు.

2 లో..



## ఏసీబీ ట్రాప్‌లో
# ముగ్గురు అధికారులు

**భూపాలపల్లి, ప్రభాతవార్త :** అవినీతి నిరోదక శాఖ చేపట్టిన తనిఖీల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన ముగ్గురు అధికారులు పంచాయతిరాజ్ శాఖ కార్యాలయంలో పని చేస్తున్న ఈఈ దిలీప్‌కుమార్, అసిస్టెంట్ టెక్నికల్ ఆఫీసర్ చంద్రశేఖర్, సీనియర్ అసిస్టెంట్ శోభారాణి గురువారం రెండ్ హ ఒడెడ్‌గా పట్టుబట్టారు. వివరాల్లోకి వెళితే... జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని పంచాయతిరాజ్ శాఖలో గురువారం ఏసీబీ తనిఖీల్లో ముగ్గురు ఉద్యోగులు పట్టుబడటం జిల్లా కేంద్రంలో చర్చనీయాంశంగా మారింది.కలెక్టర్ కార్యాలయంలోని పంచాయతిరాజ్ శాఖ కార్యాలయంలో పని చేస్తున్న ఈఈ దిలీప్‌కుమార్, అసిస్టెంట్ టెక్నికల్ ఆఫీసర్ చంద్రశేఖర్, సీనియర్ అసిస్టెంట్ శోభారాణి మల్హర్ మండలంకు చెందిన..

2లో..



2 లో..

## కొమరంభీం పోరాట నినాదాలే
# స్ఫూర్తి దాయకం

- ఆదివాసీల సంక్షేమానికి ప్రభుత్వ కృషి
- ఐటిడిఏల బలోపేతంపై దృష్టి
- కొమరంభీం విగ్రహా విష్కరణలో మంత్రి సీతక్క

**ఏటూర్‌నాగారం, అక్టోబర్ 24, ప్రభాతవార్త:** కొమరం భీం పోరాట నినాదాలే స్ఫూర్తిదాయకమని, రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ ,శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. మండల కేంద్రంలోని వైజంక్షన్ నందు ఆదివాసీ సంఘాలు తుడుం దెబ్బ ఆధ్వర్యంలో కొమరం భీం విగ్రహాన్ని ఏర్పాటు చేయగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మంత్రి సీతక్క గురువారం హాజరు కాగా, ఆదివాసీ మహిళలు, నాయకులు, ఆదివాసీ సంస్కృతి, సాంప్రదాయాల నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం సీతక్క జ్యోతి ప్రజ్వాళన కార్యక్రమాన్ని నిర్వహించి కొమరం భీం విగ్రహావిష్కరణ చేశారు.



16లో..

## భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా
# సౌకర్యాలు కల్పించాలి

- జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి:** భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం మహాదేవపూర్ మండలం కాళేశ్వరం దేవాలయ కార్యనిర్వాహణాధికారి కార్యాలయంలో కాళేశ్వర ముక్తీశ్వర స్వామి..

# కొమరంభీం పోరాట నినాదాలే స్ఫూర్తి దాయకం



మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ కొమరం భీం నినాదాలైన జల్ జంగిల్ . జమీన్‌ను ఈ నాడు తెలంగాణ పోరాటంలో నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో మన రాష్ట్రం, మన ఆత్మ గౌరవం అనే ఉద్యమం కొనసాగించామని గుర్తు చేశారు. కొమరం భీం నినాదాలే తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలిచాయన్నారు. ఆదివాసీలకు ఆత్మగౌరవం, ఆస్తిత్వాన్ని కల్పించిన పోరాట యోధుడు కొమరం భీం అని కొనియాడారు. వారి యొక్క పోరాటమూలంగా భూపోరాటాలు, భూములపై హక్కులు, పోడు భూములు, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌లు, ఐటిడిఏలు,

మరియు 5వ షెడ్యూల్, 1/70యాక్టు, పెసాచట్టం, ఉద్యోగాలు మొదలైన విధి విధానాలు రూపొందించబడ్డాయన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వంలోనే ఐటిడిఏలు ఏర్పడ్డాయని ఈసందర్భంగా ఆమె గుర్తు చేశారు. ఐటిడిఏలు గత పది సంవత్సరాలు నిధుల కొరతతో వివిధ శాఖలు నిర్వీర్యమై ఉన్నాయని గుర్తు చేశారు. ఐటిడిఏలు ఉండటం మూలంగా కేంద్ర ప్రభుత్వం నుండి కూడా ప్రత్యేక నిధులు వస్తాయని వాటిని ఉపయోగించుకునే అవకాశం ఉటుందని తె లిపారు. ఐటిడిఏల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆమె అన్నారు. చట్టాలను గౌరవిస్తూ, ఆదివాసీ, ఆదివాసేతర ప్రజలు శాంతియుతంగా కలిసి ఉండి ముందుకు సాగాల్సిన అసవరం ఉందన్నారు. త్వరలోనే తాను ట్రైబల్ అడ్వైజర్‌గా ఉండి ముఖ్యమంత్రితో సమావేశం ఏర్పాటు చేయించి పోడు భూముల సమస్య, నీటి పారుదల, వ్యవసాయ రంగ అభివృద్ధి, నిరుద్యోగ జీవో నెంబర్ 3 సమస్యపై చర్చించి పరిష్కారానికి కృషి చేసి వెనుబడిన ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఆదివాసీల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ సందర్భంగా ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జాతీయ కో కన్వీనర్ పోడెం రత్నం, ప్రాజెక్టు అధికారిణి చిత్రా మిశ్రా ఐఏఎస్, మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పోడెం వీరయ్య, మాజీ ఎమ్మెల్యే, ఆల్ ఇండియా ఆదివాసీ జాతీయ కన్వీనర్ చందా లింగయ్య దొర, ఎమ్మెల్యే అరకు (ఎపి) రేగామ్ ముత్యలింగం,టిడబ్ల్యూ టియు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పోడెం కృష్ణ ప్రసాద్, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు పట్టం జనార్దన్, తుడుం దెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ పోడెం బాబు, మైపతి అరుణ్ కుమార్, పూజారుల సంఘం అధ్యక్షులు సిద్దబోయిన జగ్గారావు, ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు పాయం లక్ష్మణరావు, ఆదివాసీ సంఘాల నాయకులు, మహిళలు, స్థానిక సీఐ శ్రీనివాస్ ఎస్ఐ తాజుద్దీన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# రిజిస్టర్‌లలో ఓసియల్...జేబుల్లో పుల్ జీతం...

**- డిఈఓ ప్రొసీడింగ్ లేకుండానే ఓసిఎల్ జీతం డ్రా**

**- చుట్టపు చూపుకు పరిమితమైన విద్యాశాఖ అధికారులు...**

**- చోద్యం చూస్తున్న జిల్లా ఉన్నతాధికారులు**

**- జానకీపురం హైస్కూల్లో బట్ట బయలైన ఓ హెచ్ఎం బాగోతం...**

**మధిర అక్టోబర్ 24, ప్రభాతవార్త :**

ఆయనొక నియంత...ఆయన మాటే వేదం...ఆయన ఏది చేసిన చెల్లుబాటు అవుతుందను అనుకున్నాడేమో తెలియదు గాని ఏకంగా రిజిస్టర్లలో ఓసియల్‌ను జిల్లా విద్యాశాఖఅధికారి నుంచి ప్రొసీడింగ్ లేకుండానే పుల్ జీతం తీసుకుంటూపోతున్నాడు.... అలా ఒక నెల కాదు రెండు నెలలు కాదు కొన్ని నెలలు నుంచి ఇదే తంతు కొనసాగుతున్నది... అంతేకాకుండా సెలవులను సైతం హాజరులుగా మార్చుకుంటూ, స్కూలుకు వచ్చేది నాలుగు రోజులు అయినా నెల మొత్తం వచ్చినట్టు హాజర్లు వేసుకొని ఏకంగా నెలల తరబడి జీతం మొత్తం జేబులో వేసుకుంటున్న ఓ ప్రధానోపాధ్యాయుడు బాగోతం పై ప్రభాతవార్త కథనం....

వివరాల్లోకి వెళితే నియెజకవర్గంలోని బోనకల్లు మండలం జానకీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలె విధులు నిర్వహిస్తున్న ఓ ప్రధానోపాధ్యాయుడు తన ఒంటెద్దు విధానాలతో నిర్వహిస్తున్న వ్యవహారం పట్టించుకునేవాడు లేకపోవడంతో దినదిన ప్రవర్తమానమై తారాస్థాయికి చేరింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్నటువంటి శ్రీనివాస్‌కుమార్ నెలలో పట్టుమని నాలుగు రోజులు స్కూలుకు వచ్చే పరిస్థితి లేదని, అలా నాలుగు రోజులు రావడమే కాకుండా ఏకంగా నెల మొత్తం హాజరైనట్లు రిజిస్టర్లో సంతకాలు చేసుకొని జీతాలు తీసుకుంటున్న దుస్థితి నెలకొందని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు. అంతేకాకుండా జీతం తీసుకునే అవకాశం తన చేతిలోనే ఉంది కాబట్టి హాజరు రిజిస్టర్లో ఓసిఎల్ అని పెట్టి తర్వాత డీఈవో ప్రొసీడింగ్స్ లేకుండానే పుల్‌జీతం తీసుకుంటున్న తీరు ఉద్యోగ నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతుండడం ఇక్కడ గమనించాల్సిన అంశం. వాస్తవానికి ఓసిఎల్ పెట్టిన తర్వాత జీతం తీసుకోవాలంటే జిల్లా విద్యాశాఖ అధికారుల నుంచి ప్రొసీడింగ్ తీసుకోవాలని అలా ప్రొసీడింగ్ తీసుకున్న తర్వాతనే ఓసిఎల్ జీతం తీసుకోవాలని కానీ దీనికి విరుద్ధంగా ఎటువంటి ప్రొసీడింగులు లేకుండానే బిల్లులు పూర్తి చేస్తూ జీతంతో జేబులు నింపుకుంటున్న దౌర్భాగ్య పరిస్థితి నెలకొందని మండల పరిధిలోని పలువురు సహచర హెచ్ఎంలు పేర్కొనడం గమనార్హం. ఒక బాధ్యతాయుతమైన ఉద్యోగ బాధ్యతల్లో ఉన్న ఈయన చేస్తున్న నిర్వాకంపై ఇదేమిటని అడిగితే డిఈవో నా క్లాస్‌మేట్.. నేను ఏది చెప్తే అది చేస్తాడు అలాంటప్పుడు ఆయన ప్రొసీడింగ్ నాకేం అవసరం అంటూ అడిగిన వారిపై ఆగ్రహాలను వ్యక్తం చేసిన సందర్భాలు కూడా లేకపోలేదని వెల్లడించడం గమనార్హం. నేనను నాకు ఎదురేలేదు...బెదిరేది లేదు అనే తరహాలో ఇష్టా రీతిలో నిర్లక్ష్యపు ధోరణిలో విధులు నిర్వహిస్తూ కాసులకు కక్కుర్తిపడి ప్రభుత్వ సోమ్మును డ్రా చేసుకుంటున్న పరిస్థితి దాపురించిందని పలువురు మండిపడుతున్నారు. అంతే కాకుండా ఇక్కడ పనిచేసేటువంటి మధ్యాహ్నా భోజన పథకం విషయంలో కూడా ప్రతిరోజు విద్యార్థులు ఎంత మంది వస్తే అంత మందికి మాత్రమే మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయాలి కానీ తక్కువ మంది విద్యార్థులు వచ్చినగాని ఎక్కువగా వచ్చినట్లు చూపించడం తద్వారా వచ్చే బిల్లులో జేబులో వేసుకుంటున్న దుస్థితి నెలకొందంటే ఈ ప్రధానోపాధ్యాయుడు కక్కుర్తి బరితెగింపు ఏ స్థాయిలో ఉందో దీన్ని బట్టి చూస్తే అర్థమవుతుంది. దీనికి తోడు ఒక్కోక్క విద్యార్థి దగ్గర నుంచి అదనంగా అక్రమంగా వసూలు చేయటం స్కావెంజర్స్ డబ్బులు మటుమాయం చేయటం ఈయనకి పరిపాటిగా మారింది. జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న జానకిపురం లో ఇంత జరుగుతున్న గాని ఇట్లాంటి అక్రమాలకు పాల్పడుతూ అందినకాడికి దోచుకుంటున్నాగాని జిల్లా విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఉపాధ్యాయ వర్గాల్లో వెల్లువెత్తుతున్నాయి. తిలాపాపం తలాపిడికెడు అన్న రీతిలో కంచె చేను మేస్తున్న రీతిలో జరుగుతున్న ఈ వ్యవహారం విద్యాశాఖలో జరుగుతున్న లోపాలకు మచ్చుతునకగా మాత్రమేనని, ఇలాంటి సంఘటనలు ఎన్ని అధికారుల దృష్టికి తీసుకు వెళ్లిన స్పందన కరువైందని వివిధ రాజకీయ పార్టీల నాయకులు పేర్కొనడం విద్యాశాఖ ముసుగులో జరుగుతున్న లోపాలపై ప్రజల్లో ఉన్న అభిప్రాయాన్ని వెల్లడిస్తుంది. సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న ఇటువంటి అంశాలపై ఉన్నతాధికారులు చుట్టపు చూపు తనిఖీలు చేయడం, తన అనుకున్నవాడు ఏ తప్పు చేసినా గుట్టుచప్పుడుగా ముగించడం పరిపాటిగా మారిందని విద్యాశాఖ ఉన్నతాధికారుల తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారిపై చర్యలు తీసుకున్న పాపాన పోలేదని వారు అన్నారు. అవినీతి అక్రమాలు పై నిర్లక్ష్యపు ధోరణితో వ్యవహరిస్తున్న ప్రధానోపాధ్యాయుడు తీరుపై అనేకమార్లు జిల్లా విద్యాశాఖ అధికారికి చెప్పిన గాని జిల్లా విద్యాశాఖ అధికారికి చెప్పిన గాని జిల్లా విద్యాశాఖ అధికారి ఒకటికి రెండుసార్లు వచ్చిన గాని అతని స్నేహితుడు కాబట్టే చూసి చూడనట్టుగా వదిలేస్తున్నాడని లేకపోతే ఎందుకు చర్యలు తీసుకోకుండా ఉంటాడని కొందరు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఏదిఏమైనా విద్యా వ్యవస్థ వృత్తినీ అప్రతిష్టపాలు తీసుకొచ్చే విధంగా వ్యవహరిస్తున్న ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నత అధికారులు కొరడా ఝుళిపించి తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు రాజకీయ నాయకులు, పలువురు ఉపాధ్యాయులు ముక్తకంఠంతో కోరుతున్నారు...

## ధాన్యం కొనుగోళ్లకు
# 20 వేల కోట్లనిధులు

మొదటిపేజీ తరువాయి

సిమెంటు పరిశ్రమలతో పాటు రైస్ మిల్లులతో పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందుతుందన్నారు. చారిత్రాత్మక నేపద్యానికి సూర్యాపేట పునాది అన్నారు. కమ్యూనిస్టుల పోరాటాలకు సూర్యాపేట అడ్డా అన్నారు. జమీందారులు జాకీర్దారులకు వ్యతిరేకంగా ఉద్యమించిన గడ్డ సూర్యాపేట అన్నారు. కొత్త రాష్ట్రంలో సంచలన అభివృద్ధి జరుగుతుందన్నారు. చిన్న రాష్ట్రం అయినప్పటికి సుసంపన్నంగా తయారయ్యిందన్నారు. ఐటీ, ఫార్మా రంగాలలో ప్రపంచం నలుమూలల నుండి రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర చరిత్రలో సన్నధాన్యానికి 500 రూపాయాలు బోనస్ ఇస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దుకుతుందన్నారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దేందుకు నీటిపారుదల రంగం కి 28000 కోట్లు ఖర్చు పెడుతున్నట్లు తెలిపారు. ప్రణాళిక బద్దంగా ప్రాజెక్టుల నిర్మాణం ఆనకట్టల ఆధునీకీకరణ చేస్తున్నట్లు తెలిపారు. రానున్న ఐదేళ్ల కాలంలో 30 లక్షల కొత్త ఆయకట్టును సాగులోకి తెచ్చేందుకు నిర్ణయించామన్నారు. సూర్యాపేట జిల్లాను సస్యశ్యామలంగా చేస్తామని ఇప్పటికే వ్యవసాయ రంగంలో అభివృద్ధి సాధిస్తుందన్నారు. చిన్న రాష్ట్రమైన తెలంగాణ ఆర్థిక అభివృద్ధిలో ముందుకు సాగుతుందన్నారు.

# ఏసీబీ ట్రాప్‌లో ముగ్గురు అధికారులు

మొదటిపేజీ తరువాయి

కాంట్రాక్టర్ సదానందం నుండి రూ. 4 లక్షల బిల్లులను చెల్లించటం కోసం ముగ్గురు కలసి 20 వేలు డిమాండ్ చేయగా ఏసీబీని ఆశ్రయించారు. కాగా గురువారం ఏసీబీ అధికారులు సదానందం సదరు ముగ్గురు ఉద్యోగులకు రూ. 20 వేలను చెల్లించగా ఏసీబీ డీఎస్పీ సాంబయ్య ఆద్వర్యంలో మాటు వేసి పట్టుకున్నారు. ఈ మేరకు కేసు నమోఉద చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# కోయగూడెం ఓసీలో ఎల్ఎస్ఎన్ ఇష్టారాజ్యం...

**టేకులపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 24:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు ఏరియా టేకులపల్లి మండలంలోని కోయగూడెం ఉపరితగనిలోని ఓబీ టెండర్‌లో పనిచేస్తున్న ఎల్ఎస్ఎన్ కంపెనీ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుందని ఉపరితలగనిలో విమర్శలు వినిపిస్తున్నాయి. కంపెనీలో పనిచేస్తున్న కార్మికులకు వారి కష్టాలు చెప్పుకునే స్థితిలో లేరు. కనీస కార్మిక చట్టాలు అమలుకు నోచుకోవడంలేదు. కాంట్రాక్ట్ కార్మికులకు సింగరేణీ బోనస్ చెల్లింపులో అంతర్యం ఎమిటని...కంపెనీ యాజమాన్యాన్ని ప్రశ్నించే ధైర్యం ఏ కార్మికుడు కూడా చేయడం లేదని,ప్రశ్నిస్తే కార్మికుడిని డ్యూటీ ఆపడమే జరుగుతుందని,ప్రతి నెల జీతం నెలఖరులోనే చెల్లింపులు చేస్తున్నారని, కార్మికులపై సమస్యలపై ఎల్ఎస్ఎన్ కంపెనీ నిర్లక్ష్యంగా ఉందని ఆరోపణలు ఉన్నాయి. కార్మికులకు ఉద్యోగ భద్రత లేకపోవడం కార్మిక చట్టాలు అమలుకు నోచుకోవడం లేదు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని కోయగూడెం ఉపరితగనిలో ఓబీ టెండర్‌లో పనిచేస్తున్న ఎల్ఎస్ఎన్ కంపెనీ కార్మికులకు కనీస కార్మిక చట్టాలు అమలుకు నోచుకోవడం లేదని విమర్శలు ఉన్నాయి.కార్మికులు తమ కష్టాలను పట్టించుకునే వారే లేరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎల్ఎస్ఎన్ కంపెనీలో 330 మంది పనిచేస్తున్న 163 మందికే సింగరేణి బోనస్ వచ్చినట్లు సమాచారం. వంద పనిరోజులు ఉన్న ప్రతి కార్మికుడికి సింగరేణి బోనస్ ఇవ్వాలని కార్మికులు పేర్కొంటున్నారు.. ఈఫీఎఫ్ తమ ఖాతా నుంచి కంపెనీ తీసుకోలేదు దీంతో బోనస్ పడలేదని కంపెనీ తెలుపుతుందని కార్మికులు చెబుతున్నారు. సింగరేణిలో సర్క్యులర్ ప్రకారం ఈఫీఎఫ్ తీసుకోకున్నా వంద పనిరోజులు ఉన్న ప్రతి కార్మికుడికు సింగరేణీ బోనస్ చెల్లింపు చేయాలని కార్మిక సంఘాలు పేర్కొంటున్నాయి. సింగరేణి అధికారులు ఈఫీఎఫ్ ఎందుకు తీసుకోలేదో తెలుసుకోవాల్సిన ఉన్న కార్మికులను పట్టించుకోవట్లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఎల్ఎస్ఎన్ కంపెనీ సంవత్సరం పూర్తయిన సందర్భంగా 240 పనిరోజులు చేసిన ప్రతి కార్మికుడికి కంపెనీ బోనస్ చెల్లించకుండా పెండింగ్‌లో ఉంచిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత కంపెనీలు పూల్ బోనస్ కాంట్రాక్ట్ కార్మికులకు చెల్లించిందని కార్మికులు తెలుపుతున్నారు. కంపెనీలో పని చేస్తున్న కార్మికులకు నెల ఆఖరులో జీతాలు చెల్లిండంతో కష్టాలు పడుతున్నట్లు కార్మికులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. కార్మికులు ఆర్థిక ఇబ్బందులు పడవల్సివస్తుందని అంటున్నారు. ఎల్ఎస్ఎన్ కంపెనీలో సౌకర్యలు లేవని,అన్ని రకాల చట్టాలను ఉల్లఘించిన అడిగేవారు లేకపోవడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

**ఎల్ఎస్ఎన్ కంపెనీని బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలి**

టేకులపల్లి మండలంలోని కోయగూడెం ఉపరితలగనిలోని ఓబీ కంపెనీ ఎల్ఎస్ఎన్‌ను బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలి కంపెనీ నియమనిబంధనలు పాటించట్లేదు వారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తునారు. కార్మికులను సింగరేణి బోనస్, సంవత్సర బోనస్ అందరికి చెల్లించాలి లేకుంటే ఆందోళనలు చెపడుతాం

# మహాత్మ జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలకు సొంత భవనాలు నిర్మించాలి

*నర్సంపేట, అక్టోబర్ 24, ప్రభాతవార్త*



మహాత్మజ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలకు సొంత భవనాలు నిర్మించాలని ఎంజెపి, సిట్ల సంఖ్య పెంచాలని జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాల కార్యదర్శి డాక్టర్ సైదులుకి ఏబీఎస్ఎఫ్ స్వేరోస్ వినతిపత్రం అందజేశారు. అనంతరం ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్‌స్వేరోస్, జిల్లా అధ్యక్షుడు శనిగరపు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మహాత్మ జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాల కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు సొంత భవనాలు లేకపోవడం వలన విద్యార్థులు ఇరుకైన తరగతి గదుల్లో ఉంటూ విద్యను అభ్యాసించే పరిస్థితి నెలకొందని అన్నారు. అదేవిధంగా మహాత్మజ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో చదువుకునేందుకు బీసీ కులాలలో 136 బీసీ కులాల విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాయక అట్టి ప్రవేశ పరీక్షల్లో తరగతిలో 80 సీట్లు ఉండటం వలనల చాలా మంది బీసీ కులాలకు చెందిన విద్యార్థులు గురుకుల పాఠశాలలో అడ్మీషన్ రాక విద్యను మధ్యలో ఆపివేసే పరిస్థితి నెలకొందని అన్నారు. కావున ఇట్టి సమస్యలపై స్పందించి అన్ని ఎంజెపి గురుకుల పాఠశాల కళాశాలలో సీట్ల సంఖ్య పెంచి బీసీ విద్యార్థులను ఆదుకోవాల్సిందిగా కోరారు. వినయ్‌ప్రసాద్, ప్రశాంత్, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# తాడిచెట్టుపై నుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

*దుగ్గొండి, అక్టోబర్ 24, ప్రభాతవార్త*



ప్రమాదవశాత్తు గీత కార్మికుడికి తాడిచెట్టుపై నుండి పడి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామంలో గురువారం జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన గడ్డమీది చేరాలు అనే గీత కార్మికుడు రోజువారిగా తాటి వనంకు వెళ్లి తాడిచెట్టు ఎక్కి గెలగీస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడ్డాడన్నారు. కాళ్లకు చేతులకు తీవ్రంగా గాయాలయ్యాయన్నారు. చుట్టు పక్కల వారు గమణించి వచ్చే సరికి క్రింద పడిఉన్నారన్నారు. 108 వాహనం ద్వారా చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజిఎంకు తరళించారన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని ఆ సంఘం అధ్యక్ష కార్యదర్శులు గుండెబోయిన రమేష్‌గౌడ్ కందుల శ్రీనివాస్‌గౌడ్ ఆదుకోవాలన్నారు.

# త్రైత సిద్ధాంత భగవద్గీత అంతజేత

*చెన్నారావుపేట, అక్టోబర్ 24, ప్రభాతవార్త*



మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామంలో కేంద్ర ప్రభుత్వం అధికారులకు గురువారం త్రైత సిద్దాంత భగవద్గీతలను అందించారు. కేంద్ర సర్వీసుకు సంబంధించిన అధికారి సుబ్రహ్మణ్య రెడ్డితో పాటు ఎంపిడివో శ్రీవాణిలు గ్రామాన్ని సందర్శించారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన వివిధ కార్యక్రమాల అమలు తీరును వారు పరిశీలించారు. ఈ మేరకు అక్కడే ఉన్నటువంటి త్రైత సిద్దాంత ప్రభోద సేవా సమితి హిందూ జ్ఞానవేదిక జిల్లా అధ్యక్షులు ఓంప్రకాష్ ఆచారి వారికి భగవద్గీతను అందించారు. అలాగే క్యాలెండర్‌ను అందించి పలు అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లారు. శ్రీకృష్ణ భగవాణుడి జ్ఞానం ప్రభోదలు దేశ వ్యాప్తంగా ప్రచారం చేయడమే తమ లక్ష్యమన్నారు. జ్ఞాన వేదిక సభ్యులు సాయిరాజ్, త్రైత రావణ్‌చారి, నిర్మల, పంచాయతీ కార్యదర్శి అవినాష్, విక్రమచారి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో చిల్లర కాంటాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

## -మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్

*నర్సంపేట, అక్టోబర్ 24, ప్రభాతవార్త*



డివిజన్‌లోని గ్రామీణ ప్రంతాలలో చిల్లర వ్యాపారస్తులు మధ్య దళారీలు రైతుల వద్ద అనాధికారికంగా కొనుగోలు చేపడితే కఠిన చర్యలు తప్పవని మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఇతర జిల్లాలకు చెందిన చిల్లర వ్యాపారస్తులు, ట్రాలీలు, ఎలక్ట్రికల్ కాంటాలతో గ్రామాలు తిరుగుతూ పత్తి కొనుగోలు చేస్తూ రైతులను మోసం చేస్తున్నారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని మార్కెట్ సిబ్బందిని గ్రామాలలో తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. స్థానిక మార్కెట్‌కు చెందిన అడ్తిదారులు, ఇతర చిల్లర వ్యాపారస్తులు కాని ఇలాంటి కొనుగోలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు పండించిన పత్తిని మార్కెట్‌కు తీసుకొచ్చి తగిన రేటుకు విక్రయించుకోవాలని కోరారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు

*దుగ్గొండి, అక్టోబర్ 24, ప్రభాతవార్త*



విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని జడ్పిసీవో రాంరెడ్డి అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో గురువారం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. విద్యార్థులు పౌష్టికాహారం అందేవిధంగా చేయాలన్నారు. మధ్యాహ్న భోజన వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్రమం తప్పకుండా పాఠశాలకు వస్తే అనుకున్న గమ్యం నెరవేరుతందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో డాక్టర్ అరుందతి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామస్వామి, ఎంపివో శ్రీధర్‌లు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం విక్రయిస్తే చట్టపరమైన చర్యలు

*దుగ్గొండి, అక్టోబర్ 24, ప్రభాతవార్త*



రేషన్ బియ్యం విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని పోనకల్ గ్రామంలో గురువారం రెడ్డబోయిన కుమారస్వామి ఇంట్లో రేషన్ బియ్యం లబ్ధిదారుల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి అధిక ధరలకు రేషన్ బియ్యాన్ని అమ్ముకుంటున్నారని నమ్మదగిన సమాచారం మేరకు ట్రాన్స్‌పోర్టు దుగ్గొండి పోలీసులు సంయుక్తంగా దాడులు జరిపి 13 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీన పర్చుకొని రెడ్డబోయిన కుమారస్వామిపై కేసు నమోదు చేశామన్నారు. ఈ తనిఖీలో పోలీసులు శ్రీనివాస్, రవీందర్‌లు పాల్గొన్నారు.

# పిల్లలకు సామాగ్రి పంపిణీ చేయడం అభినందనీయం

## -చిల్లంచర్ల కాంప్లెక్స్ ప్రధానోపాద్యాయురాలు జయ

*మరిపెడ,అక్టోబర్24,ప్రభాతవార్త:*



మండలం లోని రాంపురం ఎంపిపిఎస్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాద్యాయడు గుర్రం వెంకన్న కుమారుడు మనుదీప్ పుట్టినరోజు సందర్భంగా పాఠశాల విద్యార్థులకు సామాగ్రి పంపిణీ చేయడం అభినందనీయం అని చిల్లంచర్ల కాంప్లెక్స్ ప్రధానోపాద్యాయురాలు మంద జయ అన్నారు. గురువారం పాఠశాల ప్రధానోపాద్యాయులు బిక్షం అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఒకటి నుండి ఐదవ తరగతి వరకు చదివే పిల్లలకు రూ.5వేల విలువ గల పరీక్ష ప్యాడ్‌లు, వాటర్‌బాటిల్స్, పెన్నులు, స్కేల్, పెన్సిల్, చార్ప్నర్, ఎరైజర్ తదితర సామాగ్రిని పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు అభ్యుదయ భావాలు కలిగిన వారు మాత్రమే చేయగలరని కొనియాడారు. గుర్రం వెంకన్న ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని వారి కుమారుడు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయ బృందం లక్ష్మణ్, ప్రసన్నరాణి, రాజేశ్వరి, రాయిపల్లి యాకయ్య, విజయ్, మధు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం దుగ్గొండి మండల అధ్యక్షుడిగా ఆరె జైపాల్‌రెడ్డి

*దుగ్గొండి, అక్టోబర్ 24, ప్రభాతవార్త*



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం దుగ్గొండి మండల అధ్యక్షుడిగా ఆరె జైపాల్‌రెడ్డిని ఎన్నుకున్నట్లు తెలిపారు. గురువారం మండలంలోని గిర్నిబావిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ నా ఎన్నిక రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఒక ప్రకటణలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఉద్యమకారులకు అమలు చేయాలన్నారు. నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు నందగిరి రజినీకాంత్, రాష్ట్ర మహిళా అధ్యక్షులు జ్యోతిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవుల సాంబశివరావులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మూడో వార్డులో బిజెపి సభ్యత్వ నమోదు

*నర్సంపేట, అక్టోబర్ 24, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని బలోపేతం చేసే సంకల్పంతో జరుగుతున్న బిజెపి సభ్యత్వం నమోదు కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గంలో వల్లబ్‌నగర్ మూడో వార్డులో నిర్వహించే సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులతో కలిసి జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాణా ప్రతాప్‌రెడ్డి పాల్గొని ప్రజలకు బిజెపి సభ్యత్వాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్రరెడ్డి, ఎస్టీ మోర్చ జిల్లా అధ్యక్షులు బానోతు వీరన్న, నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు గంగిడి మహేందర్‌రెడ్డి, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శులు కొంపల్లి రాజు, బిజెవైఎం నర్సంపేట పట్టణ అధ్యక్షులు తప్పెట్ల సతీష్, ఎస్టీ మోర్చా నర్సంపేట పట్టణ అధ్యక్షులు కేశపాక బాబు, మండల నాయకులు పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

*నర్సంపేట, అక్టోబర్ 24, ప్రభాతవార్త*



మృతురాలి కుటుంబ సభ్యులను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గురువారం పరామర్శించి ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. మండలంలోని ముత్తోజిపేట గ్రామంలో ఎండి శంషాద్దీన్ భార్య సుల్తానా ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు కాగా చికిత్స పొందుతూ మృతిచెందింది. కుటుంబాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పరామర్శించి రూపాయలు పదివేలు ఆర్థిక సహాయం అందించారు. ఎమ్మెల్యతో పాటు కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు దేవేందర్‌రావు, నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నాయకులు బత్తిని రాజేందర్, కత్తి కిరణ్, విజేందర్‌రెడ్డి ఉన్నారు.

# ఆపద సమయంలో ఆదుకున్న కొయ్యూరు పోలీసులు

-అర్ధరాత్రి అడవిలో దారి తప్పిన వ్యక్తి

-100కు డయల్ చేయడంతో వెంటనే

స్పందించిన కొయ్యూరు పోలీస్



మల్హర్‌రావు, అక్టోబర్ 24, ప్రభాతవార్త

మండలంలోని పెద్దతుండ్ల గ్రామపంచాయతీ పరిధిలో గల కిషన్‌రావు పల్లె అటవీ ప్రాంతతంలో రాత్రి 12 గంటల సమయంలో తప్పిపోయిన ఖమ్మంకు చెందిన జస్వ అనే వ్యక్తిని కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్ తన సిబ్బందితో కలిసి రక్షించడం జరిగింది. కొయ్యూరు ఎస్సై కథనం ప్రకారం ఖమ్మంకి చెందిన జస్వ అనే వ్యక్తి మంచిర్యాల నుండి బయలుదేరి ఖమ్మం వెళ్తుండగా గూగుల్ నావిగేషన్‌ను అనుసరిస్తూ వెల్లడంతో కిషన్‌రావుపల్లి అటవీ ప్రాంతలో రాత్రి 11.30 సమయంలో బైకన క్లచిప్లేట్స్ డామేజ్ కావడం వల్ల ఎక్కడున్నానో తెలియని అయోమయ పరిస్థితిలో సదరు వ్యక్తి భయంతో 100కు డయల్ చేయగా కొయ్యురు పోలీస్ సిబ్బంది, టిఎస్ఎస్‌పి ఫోర్స్ మరియు స్థానికుల సహాయంతో కిషన్‌రావుపల్లి అటవీ ప్రాంతంలో దాదాపు 2 గంటల పాటు వెతికి అతని ప్రాణాన్ని కాపాడడం జరిగిందని అదేవిధంగా చెడిపోయిన బైక్‌రిపేర్ చేయించి జస్వను ఖమ్మం పంపించడం జరిగిందని తెలపారు. 100కు డయల్ చేయగానే స్పందించిన తన ప్రాణాలు కాపాడిన కొయ్యూరు ఎస్సై నరేష్ మరియు సిబ్బందికి జస్వ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిసి రమేష్ నాయక్ మరియు స్థానికులు బండ రాజ్ కుమార్, గాదె రామాస్వామి, జక్కుల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.




కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

## నగరంపల్లి రైతుల ఇంటి స్థలాలపై స్పందించని సింగరేణి అధికారులు

-అధికారుల తీరుపై భూ నిర్వాసితుల నిరసన

-ఓసిత్రీ ముందు ఆందోళన

గణపురం, అక్టోబర్ 24, ప్రభాతవార్త



నగరంపల్లి గ్రామ రైతుల ఇంటి స్థలాలలపై సింగరేణి అధికారులు పట్టించుకోవడంలేదని నగరంపల్లి భూ నిర్వాసితులు గురువారం ఓసిత్రీ ముందు ఆందోళన చేపట్టారు. ఓసిత్రీ నిర్వాసిత గ్రామమైన నగరంపల్లిలో సుమారు 83 మంది లబ్దిదారులను ఎంపిక చేసి వారికి సంబంధించిన భూమిని సింగరేణి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం సర్వే నిర్వహించి రామప్ప కాలనీ వెనుక భాగంలో 83 మంది నిర్వాసితులకు పట్టాలిచ్చి ఐదు నెలలు గడిచిన ఇప్పటివరకు కేటాయించిన భూమిని చదును చేయకుండా వదిలివేసారు. నిర్వాసితులందరూ రోజుల తరబడి సింగరేణి అధికారుల చుట్టూ తిరిగిన ఎవరూ స్పందించకపోవడంతో ఆందోళన చేపట్టారు. తమకు వెంటనే భూమిని చదును చేసి ప్లాట్లను కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. తమ భూములను స్వాధీనం చేసుకున్న సింగరేణి అధికారులు మమ్మల్ని ఈసడించుకుంటున్నారని కనీస గౌరవం కూడా ఇవ్వడం లేదని తమ గోడును పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు తమకు కేటాయించిన ఐదు ఎకరాల స్థలాన్ని చదును చేసి నిర్వాసితులందరికి అప్పగించాలని వారు డిమాండ్ చేశారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీదేవి,భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామికి గరుఢసేవ

గార్ల, అక్టోబర్24 ప్రభాతవార్త:



కోరుకున్న భక్తులకు కొంగుబంగారంగా మర్రిగూడెం గ్రామం సమీపాన వెలసిన శ్రీదేవి,భూదేవి సమేత శ్రీవేట వెంకటేశ్వరస్వామి బ్రహోత్స వాలలో భాగంగా కళ్యాణం అనంతరం గార్లకు చేరుకున్న శ్రీవేటవెంకటేశ్వర స్వామికి దేవాలయం వంశపారంపర్య అర్చకులు రామాయణం గోవిందాచార్యులు, అచ్యుతాచార్యులు భక్తులు స్వామివారి అనుగ్రహిం పొందేందుకు గురువారం సాయంత్రం మండల కేంద్రంలో వైభవంగా గురుఢ సేవ నిర్వహించారు. మండల పరిధి మర్రిగూడెం గ్రామంలో వారం రోజులు పాటు శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేట వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్స వాలను ముగించుకొని గార్లకు చేరుకొన్నాక బ్రహ్మోత్స వాలలో భాగంగా గార్లలో స్వామివారికి గరుఢ సేవ నిర్వహించడం ఆనవాయితీ, అర్చకులు రామాయణ గోవిందాచార్యులు, రామాయణం అచ్యుతాచార్యులు దేవాలయంలో శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామికి మంత్రోత్స రణాలతో అభిషేకాలు జరిపించి నూతన పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం పూలమాలలతో అంగరంగ వైభవంగా అలంకరించిన ప్రత్యేక రథంపై స్వామివారిని అలంకరించగా మేజర్ గ్రామపంచాయితీ మాజీసర్పంచ్ అజ్మీర బన్సిలాల్, పద్మావతి దంపతులు పాల్గొని పాలకాయలుకొట్టి గరుఢసేవను ప్రారంభించారు. సన్నాయి, మేళతాళాలతో ఏడుకొండల వాడ వెంకటరమణ గోవిందా.. గోవిందా.. భక్తుల నామస్మరణాలతో ఆలయం నుండి ప్రారంభమైన గరుఢ సేవ మండల కేంద్రంలోని ప్రధాన పురవీధుల గుండా శోభయాత్ర నిర్వహించగా ఇంటింటి నుండి భక్తులు స్వామి, అమ్మవారలకు హారతులు, కానుకలు సమర్పించ. ఈకార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థాన జిల్లా ప్రచార కమిటి సభ్యులు మాళోత్ రాములు నాయక్, భక్తులు పుల్లఖండం రమేష్‌బాబు, పర్చూరి కుటుంబరావు, బేతివెంకటేశ్వర్లు, వేమిశెట్టి శ్రీనివాస్, పుల్లఖండం కనకశేఖరం, సంగిశెట్టి ప్రభాకర్, పుల్లఖండం రమేష్‌బాబు, వేమిశెట్టి శ్రీనివాస్, సతీష్, కోటవంశస్తులు వీరభద్రం, మహిళా భక్తులు మాళోత్ మాణిక్యమ్మ, రమా, కంఠలక్ష్మీ, తదితరులున్నారు.

## మృతురాలి కుటుంబానికి పుట్ట మధు పరామర్శ

మల్హర్‌రావు, అక్టోబర్ 24, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో ఇటీవల మృతి చెందిన పర్శ ఓదమ్మ కుటుంబ సభ్యులను గురువారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు మల్కా భాస్కరరావు, ఉపాధ్యాయులు కటకం ప్రకాష్ రావు మరియు బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు జాగరి హరీష్, మాజీ ఎంపిటీసీ సభ్యురాలు రావుల కల్పన మొగిలి, గ్రామశాఖ అధ్యక్షులు అన్నమనేని మధుసూధన్ రావు నాయకులు నారమల్ల నవీన్, కామ బాపు, తిక్క వినయ్, సందీప్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## యాజమాన్య పద్ధతులతో అధికదిగుబడి సాధించవచ్చు

గార్ల, అక్టోబర్24 ప్రభాతవార్త:

మిర్చి పంటలలో మేలైన యాజమాన్య పద్ధతులను అవలంభించి తద్వారా అధికదిగుబడులను పొందవచ్చని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు రైతులకు సూచించారు. మండల పరిధి రాంపురం పంచాయితీ పులిగుట్టతండాలో మిర్చిపంటలను క్షేత్రస్థాయిలో సందర్శించి తెగుళ్ళ నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు పంటలో కొమ్మకుళ్ళు తెగులును గుర్తించడం దీనినివారణకు అజాక్స్ స్ట్రోబిన్, టెబుకొనాజోల్ 250మి.లీ మిశ్రమాన్ని ఎకరాకు, లేదా క్లోరోతలోనిల్, డెఫెనాకోనాజోల్ అనే మిశ్రమాన్ని 400మి.లీ, లేదా అజాక్సి స్ట్రోబిన్, డైఫెనాకోనాజోల్ మిశ్రమాన్ని 200మి.లీ ఎకరాకు పిచకారి చేయాలని సూచించారు. పై,కింద ముడతల నివారణకు డైఫెంతయరోన్ మందును వేపనూనేతో కలిపి పిచకారి చేయాలని, జిగురు పూసిన పసుపు, తెలుపు, నీలిరంగు అట్టలను తోటలో అమర్చుకుంటే రసంపీల్చే పురుగులను సమర్థవంతంగా అరికట్టవచ్చని అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో రైతులు, తదితరులున్నారు.



## పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

గార్ల, అక్టోబర్24 ప్రభాతవార్త:



గ్రామపంచాయితీలలో పనిచేస్తున్న కార్మికులకు గత నాలుగైదు నెలలుగా వేతనాలు అందక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుతో సతమతమవుతున్నారని, వెంటనే పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలని తెలంగాణ గ్రామపంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండ్ల అప్పిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సిఐటియు కార్యాలయంలో పిడమర్తిదాసు అద్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సంఘం రాష్ట్రకమిటి పిలుపు మేరకు నవంబర్5, 6వ తేదిలలో హైదరాబాద్ ఇంధిరాపార్కు వద్ద నిర్వమించే నిరాహారదీక్షలను జయప్రదం చేయాలని కోరారు. 51వజీఓను సవరించాలని, పంచాయితీలో పనిచేసే ప్రతికార్మికుడికి 26వేలు వేతనాలు ఇవ్వాలని, ఉద్యోగభద్రత, ఆరోగ్యభీమా కల్పించాలని, నాలుగోతరగతి ఉద్యోగులగా గుర్తించాలని, కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించి కార్మికుడు మృతిచెందితే 30వేలు మట్టిఖర్చులు ఇవ్వాలని, పంచాయితీ నిధుల నుండి 10లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు పిడమర్తి దాసు, దస్తగిరి, మండల కార్యదర్శి ఉపేందర్, వీరస్వామి, అశోక్, బంగారయ్య, సంధ్య, మహేష్, శ్రీను, రాజు, తదితరులున్నారు.

## అమరవీరుల సంస్మరణ సభలు నిర్వహించాలి

గార్ల, అక్టోబర్24 ప్రభాతవార్త:

భూమి, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తికోసం పోరాటంలో అమరులైన అమరవీరులకు విప్లవకారులను స్మరించుకుంటు నవంబర్1 నుండి 9వరకు గ్రామగ్రామాన సంస్మరణ సభలు నిర్వహించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమక్రసి మండల కార్యదర్శి జి.సక్రు అన్నారు. గురువారం మండల పరిధి చిన్న, పెద్దకిష్టాపురం, మంగలితండా గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించి ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బడా భూస్వామ్య, బూర్జువా సామ్రాజ్యవాద మతతత్వ పాలకుల కూటమిలకు వ్యతిరేకంగా ప్రజాతంత్ర ఉతద్యమాలను చేపట్టి జయప్రదం చేసుకోవడమే ప్రజల ముందున్న ఏకైకమార్గమని సూచించారు. ఈకార్యక్రమంలో సక్రం, సీతారాం, మోహన్, జగన్, రమేష్, కిషన్, తదితరులున్నారు.

# స్కిల్ డెవలప్మెంట్ నూతన కాన్ఫరెన్స్ హాల్‌ను ప్రారంభించిన ఆర్టీసి ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్



ప్రభాతవార్త-బాలసముద్రం:

ఆర్టీసి వరంగల్ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో స్కిల్ డెవలప్మెంట్ కొరకు నూతన కాన్ఫరెన్స్‌హాల్‌ని ఆర్టీసి ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ పీవీ. మునిశేఖర్ ప్రారంభించారు. నూతనంగా ప్రారంభించిన కాన్ఫరెన్స్ హాల్లో కరీంనగర్ జోన్‌లోని రీజియన్ మేనేజర్లతో సమావేశం నిర్వహించారు. అదేవిధంగా ఆరెపల్లి నందు ఐటిఐ పూర్తి చేసిన విద్యార్థుల స్నాతకోత్సవంలో ధృవపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ మునిశేఖర్ మాట్లాడుతూ అన్ని రీజియన్లలో ఆపరేషన్ పరంగా బస్సుల నిర్వహణపరంగా ముందస్తు ప్రణాళికతో సిద్ధం కావాలని, రాభోవు ఆర్థిక సంవత్సరంలో కరీంనగర్ జోన్‌లోని రీజియన్లన్నీ లాభాల బాటలో నడవాలని, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో వరంగల్ రీజియన్ మేనేజర్ డి.విజయభాను, కరీంనగర్, ఖమ్మం, ఆదిలాబాద్, నిజాంబాద్, రీజియన్ మేనేజర్లు, డిప్యూటీ సీపీవో కరీంనగర్, డబ్ల్యూఎం కరీంనగర్, కే.భానుకిరణ్, వరంగల్ డిప్యూటి రీజినల్ మేనేజర్ మాధవరావు, వరంగల్ డిప్యూటి రీజినల్ మేనేజర్ ఏ.రవీందర్, అకౌంట్స్ ఆఫీసర్ పుప్పాల అర్పిత తదితరులు పాల్గొన్నారు.

# బ్రీత్ ఎనలైజర్ టెస్టుల పేరిట చేస్తున్న వేదింపులు నిలిపివేయాలి

### -స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.ఎస్.రావు డిమాండ్



ప్రభాతవార్త- బాలసముద్రం:

ఆర్టీసి కార్మికులు ఆర్టీసి డ్రైవర్లపై బ్రీత్ అనలైజర్ టెస్టుల పేరిట చేస్తున్న వేదింపులను వెంటనే నిలిపివేయాలని ఆర్టీసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.ఎస్.రావు డిమాండ్ చేశారు. బుధవారం మధ్యాహ్నం వరంగల్ రీజియన్ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ సమావేశంలో హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్లు మధ్యం సేవిచండంపై ఉన్న చట్టానికి వ్యతిరేకంగా ఆర్టీసి యాజమాన్యం సర్కులర్ విడుదల చేసి నిరంకుశంగా అమలు చేస్తున్నదని చట్టంఒని అంశాలకు భిన్నంగా ఆర్టీసి సర్కిల్ నిబంధనలు రూపొందించిందని అందువల్ల అనేక మంది ఆర్టీసి డ్రైవర్లు ఉద్యోగాలు, కోల్పోయి వీధుల్లో పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పాటు నాణ్యత లేని బ్రీత్ అనలైజర్‌లు వాడటం వల్ల మధ్యం తాగే అలవాటు లేని డ్రైవర్లు కూడా ఉద్యోగాలు కోల్పోయి వీధుల్లో పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పాటు నాణ్యత లేని బ్రీత్ అనలైజర్‌లు వాడటం వల్ల తాగే అలవాటు లేని డ్రైవర్లు కూడా ఉద్యోగాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తెలంగాణార్టీసి యాజమాన్యం బ్రీత్ ఎనలైజర్ డ్రంక్ అండ్ డ్రైవ్ పాలసీ పున:సమీక్షించాలని పాత సర్క్యూలర్ రద్దు చేసి, ఆధునిక ఖచ్చితమైన ప్రమాణాలు గల బ్రీత్ అనలైజర్‌లు కొనుగోలు చేసి వినియోగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డబల్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు మాట్లాడుతూ బకాయిలు ఉన్న 173 నెలల డిఏ ఏరియస్ వెంటనే విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ వరంగల్ రీజినల్ అధ్యక్షులు సిహెచ్ రామచందర్, ఎన్ శ్రీనివాస్, వై.శ్రీనివాస్, సతీష్, కృష్ణమూర్తి, బి.శంకర్, యాదగిరి, సంపత్‌లు పాల్గొన్నారు.

# సొసైటిలో ఆర్థిక స్వలంబన సాధించాలంటే ఆదాయ వనరులను పెంచుకోవాలి

### -ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

సంగెం, అక్టోబర్ 24, ప్రభాతవార్త





సహకార సంఘాలు ఆర్థిక స్వలంభన సాధించాలంటే ఆదయ వనరులను పెంచుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి సూచించారు. సంగెం మండల పరిధిలోని సంగెం మండల కేంద్రంలో పిఏసిఎస్, కాపులకనపర్తి, రైతు సేవా సహకార సొసైటి సంఘాల పాలక మండలి సభ్యులు సొసైటి అధికారులతో కలిసి సహకార సంఘాల అభివృద్ధి కార్యక్రమాలపై గురువారం రోజున అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల యొక్క ఆర్థిక లావాదేవీలపై రైతు రుణాలు సంఘాల పురోగాభివృద్ధిపై సంఘ సభ్యుల వాతావరణంపై పలు కీలక అంశాలపై పాలకమండలి అధికారులతో సొసైటిలను ఏవిధంగా బలోపేతం చేయాలనే అంశాలపై వారితో చర్చించారు. వీటి పురోగాభివృద్ధిపై పలు రకాల సూచనలు చేశారు. అనంతరం ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ సహకార సంఘాలు ఆర్థికంగా భలోపేతం చెందాలంటే అందుకు కావాల్సిన వనరులను పెంచుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని దీనికి సంఘాల పాలక మండలి సభ్యుల సహకారం ఉంటేనే సాధ్యపడుతుందని సొసైటీలు బలోపేతం చెందినప్పుడే రైతులకు ఎక్కువ మొత్తంలో రుణాలు ఇచ్చే స్థాయికి సంఘాలు ఎదుగుతాయని అందుకు రైతులు కూడా వ్యవసాయ రంగంలో రానిస్తారని మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యవసాయ రంగానికి ఆదునిక యంత్రాలను అందుబాటులోకి సహకర సంఘాలు తీసుకురావాలని రైతుల్లో వారికి అవగాహన పెంచుతూ వారు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా పాలక మండలి కృషి చేయాలని అన్నారు. సహకార సంఘాల పాలక మండలి సభ్యులు, అధికారులు సిబ్బంది ఒక టీమ్‌గా పనిచేసి రైతుల సమగ్రాభివృద్ధికి తోడ్పడాలని సొసైటిలు ఏర్పాటు చేసినదే రైతుల సంక్షేమం కోసం భరోసా రైతులకు కలిగినప్పుడే సొసైటిల మీద నమ్మకం కలుగుతుందని తెలిపారు. సొసైటిలో సభ్యుల సంఖ్య పెంచుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. రైతు కుటుంబాలు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మార్కెటింగ్ వ్యవస్థను అభివృద్ధి చెసి దళారుల నుండి రైతులకు రక్షణ కల్పించాలని సొసైటీలను పటిష్ట పరిచి రైతుల ఆర్థికాభివృద్ధికి కృషి చేయాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. రైతుల జీవితాలలో వెలుగు నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రైతుల సంక్షేమానికి వారి కుటుంబాల అభివృద్ధికి సొసైటిలు సేవా దృక్పథంతో చిత్తశుద్దితో పనిచేయాలన్నారు. వ్యవసాయ రంగంలో ఆధునిక యంత్రాలపై రైతులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తూ భూ పరీక్ష కేంద్రాలను రాభోయే రోజుల్లో సొసైటీలోనే ఏర్పాటు చేస్తామని తెలిపారు. కేరళ, గుజరాత్ రాష్ట్రాలలో రైతులకు ఎల్‌ఈడీ తెరలపై, వ్యవసాయ రంగ పద్దతులుపై రైతులకు ప్రదర్శనలు నిర్వహిస్తున్నారని అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా ఆధునిక వ్యవసాయ పద్దతులపై గ్రామాల్లో ప్రదర్శించే ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. రైతుల కుటుంబాలను వారి అభివృద్ధిపై సొసైటిలు సేవా దృక్పథంతో, చిత్తశుద్దితో పనిచేయాలని సహకార పాలక మండలి సభ్యులకు, అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని త్వరలో సహకార సంఘల్లో తీసుకున్న రుణాలు అందిరికి మాఫీ చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా డీసీవో నీరజ జిల్లా సహకార సంఘం ఆర్థిక లావాదేవీలపై ఎమ్మెల్యేకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాపులకనపర్తి సహకార సంఘ సీఈవో రాసమల్ల రమణాచారి సొసైటిల చైర్మన్‌లు దొమ్మటి సంపత్‌గౌడ్, వేల్పుల కుమారస్వామి, సోలగూడి భాస్కర్, బానోతు కిషన్,ఎం.శ్రీనివాస్, తదితర డైరెక్టర్లు పాల్గొన్నారు. అనంతరం మొక్కలను నాటారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.




# సిఐని ఉద్యోగం నుంచి తొలగించాలి

### -డివైఎఫ్ఐ జిల్లా నాయకురాలు సిహెచ్ శిరీష

ప్రభాతవార్త- బాలసముద్రం:

బాలికపై లైంగిక వేదింపులకు పాల్పడిన సిఐ రవికుమార్‌పై విచారణ చేసి ఉద్యోగం నుంచి తొలగించాలని డివైఎఫ్ఐ యంగ్ ఉమెన్స్ జిల్లా నాయకురాలు సిహెచ్ శిరీష డిమాండ్ చేశారు. సభ్య సమాజం తలదించుకునే విధంగా రక్షఖ బటులే రాక్షసులుగా వ్యవహరించడం, సిగ్గుచేటని, సమాజంలో మహిళలు, విద్యార్థినిలు, యువతులపై జరుగుతున్న వేదింపులు అత్యాచారాలు దాడులను అరికట్టాల్సిన పోలీసులే లైంగిక దాడులకు పాల్పడడం దుర్మార్గమన్నారు. ఉన్నత స్థాయిలో ఉన్న పోలీస్ అధికారులే ఇలాంటి చర్యలకు పాల్పడుతుంటే ఇంకా మహిళలకు రక్షణ ఏదని, మహిళలు ఎక్కడ చెబితే న్యాయం జరుగుతది అని ఆశిస్తున్నారో, అక్కడే అన్యాయానికి గురవుతున్నారని, రోజు రోజుకు సమాజంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందని, చాలచోట్ల మహిళల పట్ల రాక్షసుల్లాగా వ్యవహరిస్తున్నారని, మహిళలపై అత్యాచారాలు దాడులకు పాల్పడుతున్న వారిని శిక్షించాల్సిన పోలీసులే లైంగిక వేధింపులకు పాల్పడటం సిగ్గుమాలిన చర్య అని మహిళలు యువతులపై వేదింపులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని ఉద్యోగాల నుంచి డిస్మిస్ చేయాలని డిమాండ్ చేశారు.

# ధర్మయుద్ధ మహాసభను విజయవంతం చేయాలి

పర్వతగిరి, అక్టోబర్ 24, ప్రభాతవార్త



పర్వతగిరి మండలంలోని అన్ని గ్రామాల నుండి పార్టీలకు అతీతంగా మాదిగ ఉపకులాల జేఏసీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో అన్ని పార్టీలకు సంబంధించినటువంటి ముఖ్య నాయకులు, ఉద్యమకారులు సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో జంగిలి బాబు మాట్లాడుతూ ధర్మ యుద్ధ మహాసభ వరంగల్‌లో నిర్వహించబోయే 26వ తేదిన మందకృష్ణమాదిగ సభను అన్ని పార్టీలకు అతీతంగా అన్ని గ్రామాల నుండి ప్రతి ఒక్క మాదిగ ఉపకులాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వంగాల రవీందర్, జిల్లా ధర్మయ్య, చిన్నపాక శ్రీనివాస్, మాసాని యాకోబు, వల్లందస్ కుమార్, జిల్లా శ్రీనివాస్, బొట్ల వీరస్వామి, గడ్డం ఉదయ్, నరుడుకు రవీందర్, కందకట్ల స్కైలాబ్ బాబు, జిల్లా అనిల్, మాసాని శ్రీనివాస్, రాపాక ప్రభాకర్, నక్క శ్రీకాంత్, చిన్నపాక రాజు, లింగాల జానీ, బొట్ల వెంకన్న, ధర్మన్న, వెంకన్న, దర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్నిదానాల్లో కెల్లా రక్తదానం చాలా విలువైనది

పర్వతగిరి, అక్టోబర్ 24, ప్రభాతవార్త

అన్ని దానాల్లో కెల్లా రక్తదానం చాలా విలువైనదని ఆపదలో ఉన్న ఒక ప్రాణాన్ని కాపాడే శక్తి కేవలం రక్తదానానికి మాత్రమే ఉందని ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ అన్నారు. పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా వరంగల్ పోలీస్ కమీషనరేట్ ఆధ్వర్యంలో పర్వతగిరి మండలలోని వాగ్దేవి కాలేజిలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో వడ్లకొండ గ్రామం స్నేహజ్యోతి యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ ఎస్ఐ మాట్లాడులూ ప్రతి ఒక్కరు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. రక్తదానం వల్ల ఒక నిండు ప్రాణానికి పునర్‌జన్మనిచ్చిన వారమవుతామన్నారు.



# కోటేశ్వర్ రావుతో నాకు ప్రాణభయం ఉంది

భూ ఆక్రమణకు పాల్పడ లేదు
అతడే బెదిరింపులకు గురిచేస్తున్నాడు
నేను కొనుగోలు చేసిన భూమిలోనే ఉన్నాను
కోటేశ్వర్ రావు భూమిలోకి ఎన్‌క్రోచ్ కాలేదు
కోటేశ్వర్‌రావు పైన పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు
చల్వాయి గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగి భూమిరెడ్డి

**వెంకటాపూర్, అక్టోబర్ 24, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లింగాపూర్ గ్రామంలో భూ సమస్యపై ఏర్పడ్డ వివాదం విషయంలో ప్రభుత్వ ఉద్యోగి కొమురెల్లి భూమిరెడ్డి స్పందించారు. అతనిపై భూ బాధితుడిని అంటూ ములుగు మండలం పాల్సాబ్ పల్లె గ్రామానికి చెందిన పి. కోటేశ్వర్ రావు పోలీసులకు, కలెక్టర్ గ్రీవెన్స్‌లో చేసిన ఫిర్యాదులు, ఇటీవల వార్త పత్రికలో వచ్చిన కథనంపై పత్రికలో తన వివరణ ఇచ్చారు. భూ వివాదంలో జరిగిన ఘర్షణలో భూమిరెడ్డి పై కోటేశ్వర్ రావు చేసిన అక్టోబర్ 5న చేసిన దాడి విషయంలో అక్టోబర్ 6 వెంకటాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా విచారణ జరిపిన పోలీసులు కోటేశ్వర్ రావుపై కేసు నమోదు చేశారు. భూమి రెడ్డి ప్రభాతవార్త కు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామానికి చెందిన భూమి రెడ్డి తన కూతురు ప్రియాంక పేరున స.నెం 1872/3 లో 5 ఎకరాలు సుమారు రూ. 8 లక్షలు పెట్టి 2017 లో గూడూరు ఆనంద్ వద్ద కొనుగోలు చేశారు. అప్పటి వరకు పడావు ఉన్న భూమిని అధిక



మొత్తంలో డబ్బులు ఖర్చు చేసి లెవల్ చేసి సాగులోకి తీసుకువచ్చేందుకు ట్రాక్టర్, జేసిబి తో పనులు చేస్తున్న క్రమంలో పాల్సాబ్ పల్లె గ్రామానికి చెందిన పి. కోటేశ్వర్ రావు అనే వ్యక్తి నేను కొనుగోలు చేసిన భూమి తనదని దౌర్జన్యంగా నాపై దాడికి పూనుకున్నాడు. గాయాలపాలైన తాను వెంకటాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, అక్టోబర్ 6న కోటేశ్వర్ రావుపైన కేసు నమోదు చేశారు. తాను ఆయన భూమిలోకి అక్రమంగా చొరబడలేదు. నేను కొనుగోలు చేసిన నా స్వంత భూమిలోనే పనులు చేసుకుంటుండగా అతడు నన్ను ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. అతడు చేసిన ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని భూమిరెడ్డి వివరించారు. అతడి వలన తనకు ప్రాణ భయం ఉందని, తాను ప్రభుత్వ ఉద్యోగిని అయినందున బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆయన తెలిపారు.

# ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఫీజు బకాయిలకై చలో కలెక్టరేట్

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు వెంటనే చెల్లించాలి
విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వ చెలగాటం
ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి ఎన్.ఏ. స్టాలిన్
ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్




**ములుగు, అక్టోబర్ 24, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల బకాయిలు విడుతల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి ఎన్.ఏ స్టాలిన్ అన్నారు. ఫీజు బకాయిలు చెల్లించాలని ములుగు జిల్లా కేంద్రంలో విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్ ఆధ్వర్యంలో బుధవారం భారీ ర్యాలీ ప్రదర్శనతో చలో కలెక్టరేట్ కార్యక్రమం చేపట్టారు. అనంతరం కలెక్టరేట్ చేరుకొని జిల్లా కలెక్టర్‌కు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ వ్యవహారంతో విద్యార్థులు చదువుకునేదెట్లని, ఫీజు బకాయిల విడుదలపై ఆనాడు సిఎం రేవంత్ రెడ్డి చెప్పింది ఏంది నేడు చేస్తున్న జాప్యం ఏంటని, రాష్ట్ర సర్కార్ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతూ విద్యార్థుల పట్ల వివక్షతను చూపుతుందని ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు ఎన్.ఏ స్టాలిన్ మండిపడ్డారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ. 7650 వేల కోట్ల రూపాయలు విడుదల చేయకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా 13 లక్షల మంది విద్యార్థులు అనేక ఆర్థికపరమైన అవస్థలు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన చెందారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 10 నెలలు కావస్తున్నా ఇంత వరకు బకాయిలు విడుదల చేయలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్, జిల్లా నాయకులు అనుముల రాజ్ కుమార్, త్రికోవేల వేణు, ఆవాల హాతిష్, భూక్య రోహిత్, శిరీష, సౌజన్య, 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## కలెక్టర్ దివాకర్‌ను కలిసిన రైస్ మిల్లర్స్


అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్

**ములుగు, అక్టోబర్ 24, ప్రభాతవార్త :** ఇటీవల ములుగు జిల్లా నూతనంగా ఎన్నికైన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన అసోసియేషన్ కమిటీతో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన కమిటీని పరిచయం చేశారు. నూతనంగా ఎన్నికైనా అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ తోపాటు కమిటీ సభ్యులకు కలెక్టర్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు సందర్భంగా రైతులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. నియమ నిబంధనలు ఉల్లంఘించకుండా రైతుల సంక్షేమం కోసం మిల్లర్స్ సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పల్లెపాటి సమ్మిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సహోదర్ రెడ్డి, కోశాధికారి ఎలగందుల మోహన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమురవెల్లి హరినాథ్ మరియు ఉపాధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, అక్కల రఘోత్తం రెడ్డి, సంయుక్త కార్యదర్శి భద్రయ్య, ఈసీ బాడీ మెంబర్ ఎల్. లక్ష్మీనారాయణ, బాయిల్డ్ మిల్లర్స్ శ్రవణ్ కుమార్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి సీతక్కను కలిసిన ఆర్యవైశ్య సంఘం

ములుగు జిల్లా అధ్యక్షుడు కొమురవెల్లి రమేష్



**ములుగు, అక్టోబర్ 24, ప్రభాతవార్త :** ములుగు జిల్లా ఆర్యవైశ్య సంఘం మహాసభ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామానికి చెందిన కొమురవెల్లి రమేష్ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) ను ములుగు జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛం అందజేయగా, ఎన్నికైన కమిటీకి మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా కమిటీకి జిల్లా కేంద్రంలో భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని, భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని జిల్లా అధ్యక్షుడు కొమురవెల్లి రమేష్ మంత్రి సీతక్కను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణమూర్తి, కోశాధికారి పాలడుగు చంద్రశేఖర్, కొమురవెల్లి కోటి, కొమురవెల్లి సంతోష్, కటకం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## రామవరంలో పెసా గ్రామసభ

-ఇందిరమ్మ ఇళ్లు గిరిజనులకు ఇవ్వాలి
-సాగులో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వాలని ఏకగ్రీవ తీర్మానం



**ములుగు జిల్లా క్రైం (వెంకటాపురం - నూగూరు), ప్రభాతవార్త :** ఆదివాసీలకు స్వయం పాలనా, స్వయం నిర్ణయాధికారాలను ప్రసాదించిన పెసా చట్టాన్ని బర్లగూడెం గ్రామ పంచాయతీ ఆదివాసీలు తమకు తామే అమలు చేసుకుంటున్నారు. గురువారం రామవరం గ్రామంలో ఉపాధ్యక్షులు పాయం శ్రీనివాసరావు అధ్యక్షతన పలు సమస్యలపైన పంచాయతీ కార్యదర్శి తాటి మౌనిక పెసా గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో రామవరం, పర్సికగూడెం గ్రామానికి మంచినీటి బోర్ మంజూరు చేయాలని, వ్యవసాయ బోర్లకు త్రిఫేస్ కరెంట్ ఇవ్వాలని, ఇందిరమ్మ ఇళ్లు గిరిజనులకు మాత్రమే ఇవ్వాలని మెజార్టీ సభ్యుల అంగీకారంతో పెసా గ్రామసభ తీర్మానిన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. గ్రామసభ జరిగిన అనంతరం మాజీ సర్పంచ్ కోర్స నర్సింహామూర్తి పెసా చట్టంపైన ప్రజలకు అవగాహన కల్పించారు. ఆదివాసీ



సమస్యలన్నిటికీ సర్వరోగ నివారిణి లాంటిది పెసా చట్టం అన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి గిరిజనుడు పార్లమెంట్ సభ్యుడితో సమానం అని తెలిపారు. ఆదివాసీలను పట్టిపీడిస్తూ ఉన్న సమస్యలన్నింటికి పెసా చట్టం ఒక పరిష్కార మార్గం అన్నారు. ఎల్‌టిఆర్ చట్టం, ఆదివాసీ హక్కుల గుర్తింపు చట్టాలపైన ఆదివాసీలు అంత సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. పెసా గ్రామసభలో చేసిన తీర్మాణాలను సంబంధిత అధికారులు తక్షణమే పరిష్కరించాలని కోరారు. రెండు వందల మంది ఓటర్లు ఉన్న పెసా హ్యాబిటేషన్‌లో 100 మంది హాజరై తమ అంగీకారాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెసా కార్యదర్శి గుండెబోయిన మాంతయ్య, మొబైలజర్ కుచ్చింటి చందర్‌రావు, ప్రజలు పాల్గొన్నారు.

## గ్రంథాలయ చైర్మన్ రవిచందర్‌కు ఉద్యోగ సంఘాల ఘన సన్మానం



**ములుగు, అక్టోబర్ 24, ప్రభాతవార్త :** ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన బానోతు రవి చందర్‌ను ఉద్యోగ సంఘాలు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. రాబర్ట్ గ్రీన్ రాసిన శక్తి యొక్క 48 సూత్రాలు పుస్తకంతో పాటు, పంచాయతీ రాజ్ మంత్రి వర్యులు డా. సీతక్కపై రాసిన రణధీర సీతక్క పుస్తకం కూడా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల జాయింట్ యాక్షన్ కన్వీనర్ మదుగూరి నాగేశ్వర్ రావు మాట్లాడుతూ ములుగు జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని, రణధీర సీతక్క పుస్తకం రాష్ట్రంలోని అన్ని గ్రంథాలయాల్లో అందుబాటులో ఉండే విధంగా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పోరేషన్ సూపరిండెంట్ బి. శ్రీనివాస్, మక్బూల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలల అభివృద్ధిపై ఐటిడిఏ పట్టించుకునేనా....?

ఇంజనీరింగ్ అధికారుల విభాగం సైతం అదే తీరు
పాఠశాల భవనాల ఎదుట బురదమయమే
సమస్యలను డీడీకి తెలిపిన ఏడాది కాలంగా పరిష్కారం లేదు
ఇబ్బందులు పడుతున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు
ఇప్పటికైనా పనులు కార్యరూపం దాల్చేనా



**తాడ్వాయి, అక్టోబర్ 24, ప్రభాతవార్త:** గిరిజన విద్యార్థులు చదువుకునే ఆశ్రమ స్కూళ్లలో అభివృద్ధిపై ఐటిడిఏ పట్టించుకోవడం లేదని గిరిజన సంఘాలవారు ఆరోపిస్తున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై 6 నెలలు దాటింది. సమస్యలతో సతమతమవుతున్నారు. మండల కేంద్రంలో గల ఏజెసి కళాశాల భవనం ఎదుట బురదమయంగా ఉంటుంది.దీనికి మట్టి పోసి చదును చేసిన దాఖలాల్లేవు. అంతే కాకుండా అదనపు గదులు లేక కళాశాల భవనంలోనే చదవడం, హాస్టల్ నిర్వహణ నడుస్తుంది. కొత్త భవనం నిర్మాణం పూర్తయినప్పటికీ ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యం మూలంగా కొత్త భవనం ప్రారంభానికి నోచుకోవడం లేదు. మారుమూలలో కొడిసెల, బయ్యక్కపేట, కాలువపల్లి గ్రామాల్లోని ఆశ్రమ పాఠశాలలు సమస్యలతో ఇంకే విధంగా ఉన్నాయోనని ప్రశ్నార్థకంగా మారింది. చిన్నబోయినపల్లి పాఠశాలలు సైతం గ్రౌండ్ అధ్వాన్నంగా మారింది. వర్షాలు కురిస్తే ఉపాధ్యాయులు ఆ బురద నుండే ఆఫీస్‌కు వెళతారు. పోచాపురం పాఠశాల వైపయితే కన్నెత్తి చూడటం లేదు డీడీ గాని , ఏటిడబ్ల్యూవో గాని ఏనాడైనా పాఠశాలను సందర్శించడం లేదన్నారు. సమస్యలను తెలుసుకొని ఇటీవల కొత్తగా వచ్చిన ఏటిడబ్ల్యూవో పై అధికారుల దృష్టికి తీసు కెళ్తున్నారు. పరిష్కారం అయ్యే విధంగా తన వంతు కృషి చేస్తున్నారు. ఏటిడబ్ల్యూవో పాఠ శాలను సందర్శించిన సమయంలో పాఠశాల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చలికాలం అయినందున పలు పాఠశాలలో పిల్లలకు దుప్పట్లు ఇచ్చారో లేదో తెలియదు. ఏ అధికారైనా పాఠశాలను సందర్శించి పిల్లలను అడిగితే ఇచ్చారని చెప్పండి అని పిల్లల నుండి జవాబు వస్తుంది. పాఠశాలలు ప్రారంభమై ఐదు నెలలు అవుతున్నాయి. ఇప్పటికీ పాఠశాలలు ఏ విధంగా నడుస్తున్నాయి. ? కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులు ఈ విధంగా ఉన్నారని చూడటం లేదు. దూరంలో ఉన్నటువంటి బయ్యక్కపేట, కాలువపల్లి, పాఠశాలల వైపు అయితే చూసిన పాపాన పోలేదంటున్నారు. కొడిసెల పాఠశాల గ్రౌండ్‌ను చదును చేయకపోవడంతో ఈ పాఠశాల పరిస్థితి అధ్వాన్నంగా మారింది. ఇప్పటికైనా అధికారులు పాఠశాలను సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని కోరుతున్నారు.

# గ్రామాల్లో బిజేపీకి ఆదరణ ఉంది

సభ్యత్వాల్లో మండలాన్ని ముందుంచాలి

**మంగపేట అక్టోబర్24, ప్రభాతవార్త** దేశ వ్యాప్తంగా బిజేపీకి ఆదరణ ఎక్కువగా ఉందని, గ్రామాల్లో కూడా బీజేపీకి ఎనలేని ఆదరణ ఉందని దీనిని దృష్టిలో ఉంచుకుని బిజేపీ సభ్యత్వాలను ఎక్కువగా చేయించాలని బిజేపీతోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని సంక్షేమ పధకాలు అందుతాయని బిజేపీ జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం అన్నారు.మంగపేట మండలంలోని కమలాపురం గ్రామంలో గురువారం బిజేపీ సభ్యత్వాలను మండల ప్రధాన కార్యదర్శి చల్లా రాంకీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం పాల్గొని మాట్లాడుతూ మంగపేట మండలంలో అత్యధిక సభ్యత్వాలు నమోదు చేయాలని పేర్కొంటూ ఈనెల 30వ తేది వరకు సభ్యత్వం తేదీలను పొడుగించడం జరిగిందని ఆయన అన్నారు. గ్రామాల్లో బిజేపీకి ఆదరణ పెరిగిందని ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పార్టీ శ్రేణులు వినియోగించుకోవాలని ప్రతీ బూతునందు ప్రతీ ఒక్కరూ సభ్యత్వాలు చేపిస్తూ క్రియాశీలక సభ్యత్వం తీసుకోవాలని సూచించారు ఈకార్యక్రమంలో



జిల్లా ఉపాధ్యాక్షులు జీనుగుల క్రిష్ణారావు, భూక్య జవహార్‌లాల్, జిల్లా ప్రధాన కార్యదర్శులు భర్తాపురం నరేష్, రవింద్రా చారి, లింగంపల్లి శ్రీనావాసరావు, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు యాకూబ్‌పాషా (పాములపాషా), జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు లోడె శ్రీనివాస్, రావుల జానకీరావు, బొల్లికొండ సాంబయ్య, నిడదవోలు శ్రీనివాస్, కర్రి శ్రీనివాస్, శ్రీరాం అశోక్, గూడ యాదగిరి, రామిడి సురేష్, బలగాని కొమురయ్య, బోనగిరి యాదగిరి, సోషల్ మీడియా ఇంచార్జి ఎంబడి నవీన్, ఎర్రంగారి వీరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

-మెగా రక్తదాన శిబిరం
-వెంకటాపురంలో భారీ ర్యాలీ
-రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన వెంకటాపురం సిఐ కుమార్



**వెంకటాపురం అర్బన్, ప్రభాతవార్త:** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా, ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో గురువారం సర్కిల్ పరిధిలో మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఉదయం వెంకటాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.కుమార్ ఆధ్వర్యంలో వెంకటాపురం పట్టణ పురవీధులలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. పేరూరు, వెంకటాపురం, వాజేడు తదితర మూడు పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది ర్యాలీలో పాల్గొన్నారు. డాక్టర్స్ వాలంటరీ బ్లడ్ బ్యాంక్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో డాక్టర్ ఎంఏ కరీం పర్యవేక్షణలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. సిఐ బి.కుమార్ ప్రారంభించారు. వెంకటాపురం మండలంలోని చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో యువకులు మెగా రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన యువకులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వాజేడు సివిల్ పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ రుద్ర హరీష్, మూడు పిఎస్‌ల సిబ్బంది, డాక్టర్స్ వాలంటరీ బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు ఎన్.శ్రీకాంత్, సిస్టర్స్ పాల్గొన్నారు. అలాగే చేయూత సేవా సంస్థ అధిపతి చిడెం సాయి వాళ్ళ బృందం పోలీసుల మెగా రక్తదాన శిబిరానికి సహాయ సహకారాలు అందించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా వెంకటాపురం పట్టణంలో భారీ పోలీస్ ర్యాలీతోపాటు, మెగా వైద్య శిబిరం నిర్వహణతో, వెంకటాపురం పట్టణంలో సందడి నెలకొంది.

# కేజీబీవిలో ఎంఇఓ తనిఖీలు

శుభ్రత, వంట గదులను పరిశీలన

**మంగపేట అక్టోబర్24, ప్రభాతవార్త** మంగపేట మండల కేంద్రంలో ఉన్న కెజీబీవీ మంగపేట స్కూల్‌లో సేఫ్టీ, సెక్యూరిటీ ఆడిట్‌ను గురువారం రోజున ఎంఇఓ పొడెం మేనక అధ్యక్షతన తనిఖీలు నిర్వహించారు. మండల కేంద్రంలోని ఖస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు సెక్యూరిటీ, పాఠశాల గదులను, ఇతర పరిసరాలను పరిశీలించారు. ఈకార్యక్రమంలో మేనకా, నాగభూషణం తనిఖీలు చేయడం జరిగింది. అందులో బాగంగా బిల్డింగ్ సేఫ్టీ, కిచెన్ రూమ్, స్టోర్ రూమ్, డోర్ మెటీరియల్స్, డైనింగ్ హాల్, బాత్ రూమ్‌లు, టాయిలెట్స్, తరగతి గదులు తనిఖీలు చేశారు. అదే విధంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడంలో ముందుండాలని ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇంచార్జులు చూడాలని, పరిసరాల పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని, విద్యార్థులకు అందించే భోజనంలో నాణ్యత ఉండేలా చూడాలని ఆమె సూచించారు. అదే విధంగా స్కూల్ ఫిజికల్ సేఫ్టీ, పవర్ సేఫ్టీ, ఫుడ్ సేఫ్టీ, హెల్త్ చక్ప్స్ తరచుగా వాటిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఈకార్యక్రమంలో జీసీడిఓ రమాదేవి, పాఠశాల ప్రత్యేకాధికారి పి.భాగ్యలక్ష్మీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# ప్రభుత్వ నిషేధిత గంజాయి పట్టివేత

**వెంకటాపురం అర్బన్, ప్రభాతవార్త:** బుధవారం ఇద్దరు వ్యక్తులు భద్రాచలం ఏరియా నుండి ప్రభుత్వ నిషేధిత గంజాయిని తీసుకొని వచ్చి వెంకటాపురం ఏరియాలోని కొంతమంది వ్యక్తులకు అమ్ముతారని, వారితో కలిసి గంజాయి తాగుతారనే నమ్మదగిన సమాచారం మేరకు వెంకటాపురం పోలీస్ వారుపై అధికారులకు సమాచారం అందించి తగిన ప్రొసీజర్ ప్రకారం తమ సిబ్బందిని తీసుకొని మరికాల గ్రామానికి వెళ్లే దారిలోని పాలెం ప్రాజెక్టు యొక్క పాత కోటర్స్ సమీపంలోకి వెళ్లేసరికి ఐదుగురు వ్యక్తులు




అనుమానాస్పద స్థితిలో కనిపించి, వారు పోలీస్ పార్టీని చూసి పారిపోవటానికి ప్రయత్నించగా వెంటనే వారిని పోలీస్ పార్టీ వెంబడించగా అందులో ఒక వ్యక్తి తప్పించుకున్నాడు. మిగిలిన నలుగురు వ్యక్తులు ఒక బ్రౌన్ కలర్ సంచితో పాటు పట్టుబడ్డారు. పట్టుబడిన వారిని విచారించగా వారి భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం మండలం, భూపతిరావు కాలనీకి చెందిన తోకల దుర్గాప్రసాద్ ఎలక్ట్రీషన్ పని చేసేవాడని, ములుగు జిల్లా వెంకటాపురం మండలం రంగరాజాపురం గ్రామానికి చెందిన సంఖ్య ప్రశాంత్ కుమార్ కూలి పని చేసేవాడని, ములుగు జిల్లా వెంకటాపురం మండలం నేలారిపేట గ్రామానికి చెందిన గుండమల్ల రోహిత్(బాలు) కూలి పని చేసేవాడని, ములుగు మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన కుర్సం నీల మణికంఠ కూలి పనిచేసేవాడని విచారణలో వెల్లడైనట్లు తెలిపారు. వారి వద్ద ఉన్న సంచిలో ప్రభుత్వ నిషేధిత గంజాయి సుమారు 5 కిలోలు బరువు ఉందని, దీని విలువ సుమారు రూ.1,27,750 గల దానిని చూపించి నేరం అంగీకరించగా పంచనామా ద్వారా పట్టుబడిన గంజాయిని స్వాధీనపరచుకొని తగు చర్య నిమిత్తం పోలీస్ స్టేషన్‌కు తీసుకొని వచ్చి అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపించినట్లు తెలిపారు.

# బయ్యక్క పేటలో ముమ్మరంగా పారిశుధ్య పనులు ,...!

జీపి కార్మికులతో చెత్తా, చెదారం తొలగింపు
గ్రామాల్లో ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండాలని పనులు
పనులను పరిశీలించిన ఎంపివో శ్రీధర్‌రావు, ఎంపిడివో ప్రశంసలు

**తాడ్వాయి, అక్టోబర్ 24, ప్రభాతవార్త:** మండలంలోని బయ్యక్కపేటలో పారిశుధ్య పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. కార్యదర్శి జీపి కార్మి కులతో ప్రతి రోజు గ్రామంలోని రోడ్లు, సైడు కాల్వలు శుభ్రం చేయిస్తు న్నారు. రోడ్లపై చెత్తా చెదారం లేకుండా తొలగిస్తున్నారు. సైడ్‌కాలువల్లో దుర్వాసన రాకుండా పెనాయిల్ చల్లిస్తూ మురికిగుంటల్లో బ్లీచింగ్ కూడా చల్లిస్తున్నారు. ఈ పనులు వారం రోజులుగా చేయిస్తున్నారు. బయ్యక్క పేటలో వార్డులవారిగా జరుగుతున్న ఈ పనులను ఎంపివో శ్రీధర్‌రావు పరిశీలిస్తున్నారు. అంతే కాకుండా పై అధికారులైన ఎంపిడివో ప్రసూనా రాణి, తహసీల్దార్ రవీందర్ గ్రామాన్ని సందర్శించి పనులను పరిశీలించారు. అంతే కాకుండా గ్రామంలోని ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండేందుకు పారిశుధ్య పనులు దోహదపడుతాయన్నారు. గ్రామాల్లోని యువకులు, మహిళలు మరియు వార్డు మెంబర్లు, ఉప సర్పంచ్, మాజీ సర్పంచ్ ప్రజలకు అవగాహన కల్పించి గ్రామాభివృద్దికి దోహదపడే విధంగా సలహాలు ఇవ్వాలన్నారు. అప్పుడే గ్రామం అభివృద్ధి దిశలో ఉంటుందన్నారు.



# ప్రైవేటు ఆస్పత్రుల్లో సిజేరియన్ డెలివరీలు తగ్గాలి

**-వైద్యం అందించే ప్రతీ క్లినిక్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి**

**-రోగుల వివరాలు సైట్‌లో అందుబాటులో ఉంచాలి**

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జిల్లాలోని ప్రైవేటు ఆస్పత్రుల్లో చాలా ఎక్కువశాతం (సి సెక్షన్) సిజేరియన్ డెలివరీలు అవుతున్నాయని, ఆస్పత్రి యాజమాన్యం సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. సాధారణ ప్రసవాలు, రిజిస్ట్రేషన్, స్కానింగ్ మొదలగు అంశాల మీద జిల్లాలోని ప్రైవేటు ఆస్పత్రి యాజమాన్యం వారితో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చేనెల వరకు ప్రైవేటు ఆస్పత్రుల్లో సిజేరియన్ డెలివరీలు తగ్గాలని, నార్మల్ డెలివరీలు అయ్యేవిధంగా చొరవ చూపాలన్నారు. సీ-సెక్షన్ ఆపరేషన్లు ఎన్నిఅవుతున్నాయో అనే వివరాలను వైద్య,



ఆరోగ్యశాఖ ద్వారా అందించిన ఫార్మాట్ ప్రకారం ప్రతీ నెల 5వ తేదీ వరకు వివరాలను ఇవ్వాలన్నారు. ఏ ఆస్పత్రి వారైతే తీరుమార్చుకోకుండా సాధారణ ప్రసవాలు కాకుండా సిజేరియన్ డెలివరీలను చేస్తున్నారో వారిపై క్లినికల్ ఎష్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మెడికల్ ప్రాక్టీసనచేసే ప్రతీ క్లినిక్ తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ ఇంకా అవ్వకుండా ప్రాక్టీస్ చేసుకునే ఆస్పత్రి యాజమాన్యం వచ్చే నవంబరు 15వరకు రిజిస్ట్రేషన్‌ను తప్పకుండా చేసుకోవాలన్నారు. ఏ ట్రీట్మెంట్ అయినా రిజిస్ట్రేషన్ అయిన ఆస్పత్రి ద్వారా మాత్రమే జరగాలన్నారు. మహిళల ఆరోగ్యం గురించి ఆలోచించకుండా సి-సెక్షన్లు చేసే ఆస్పత్రుల మీద అలాగే రిజిస్ట్రేషన్ లేకుండా ప్రాక్టీస్ చేసే ఆస్పత్రుల మీద స్పెషల్ టీమ్ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తుందన్నారు. టీం ఇచ్చిన రిపోర్టును ఆధారం చేసుకొని ఆయా ప్రైవేటు ఆస్పత్రుల వారిమీద ఎలాంటి రిజిస్ట్రేషన్ లేకుండా ప్రాక్టీస్ చేసే వారిపైన చర్యలు తప్పవన్నారు. ప్రతీ స్కానింగ్‌సెంటర్ వారు ఫామ్ ఎఫ్‌ను పూరించి డీఎంహెచ్‌ఓ కార్యాలయానికి పంపించాలని, అలాగే రేడియోలజిస్ట్ మాత్రమే స్కానింగ్ చేయాలన్నారు. ప్రతీ ట్రీట్మెంట్‌కు సంబంధించిన ధరల పట్టికను, అలాగే ఆస్పత్రి రిజిస్ట్రేషన్ పత్రం అందరికి కనపడేలా ప్రతీ ఆస్పత్రిలో ప్రదర్శించాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రైవేటు ఆస్పత్రులలో వైద్యం తీసుకునే రోగుల వివరాలు హెచ్ఎంఐఎస్ వెబ్‌సైట్ లో అందుబాటులో పెట్టాలన్నారు. సమావేశంలో డీఎంహెచ్‌ఓ డాక్టర్ రవీందర్‌గౌడ్, ఐఎంఎ అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్, వ్యాక్సినేషన్ ప్రోగ్రాం ఆఫీసర్ స్వర్ణకుమారి, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ సుధీర్, జిల్లాలోని అన్ని ప్రైవేటు ఆస్పత్రుల డాక్టర్లు పాల్గొన్నారు.



## పశుగణన కార్యక్రమానికి సహకారం అందించాలి

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

జనగామ టౌన్, అక్టోబరు 24 ప్రభాతవార్త :



పశుగణన కార్యక్రమంపై సమగ్ర సమాచారాన్ని అందించి పశుసంవర్ధక శాఖ అధికారులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సూచించారు. గురువారం 21వ అఖిలభారత పశుగణన పోస్టర్‌ను జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సంబంధిత శాఖ అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 25వ తేదీ నుంచి 28వ తేదీ వరకు భారతదేశ వ్యాప్తంగా నిర్వహించే అఖిల భారత పశుగణన కార్యక్రమం ద్వారా ఇంటింటికి వచ్చే ఎన్యుమరేటర్స్‌కు సహకరించి పశుగణన సమగ్ర సమాచారాన్ని అందించాలన్నారు. రాబోయే కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా పశు అభివృద్ధికై చేపడుతున్న వివిధ పథకాల ద్వారా వ్యాధినిరోధక టీకాలు, మందులు వంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించే సదుపాయం కల్పించబడుతుందన్నారు. పశుగణన సమాచారం సేకరణ కొరకు జనగామ జిల్లాలో 45న్యూమరేటర్స్ ఉండగా, 23మంది సూపర్‌వైజర్లతోపాటు జిల్లా నోడల్ అధికారి ఈ పశుగణన సర్వేలో పాల్గొంటున్నందున పశుపెంపకం దారులు అధికారులకు సహకరించి సమగ్ర సమాచారం అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. ఈకార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారి రాధాకిషన్, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిర్ణీత వ్యవధిలోగా లక్ష్యాలను సాధించాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

జనగామ టౌన్, అక్టోబరు 24 ప్రభాతవార్త :

ఉపాధిహామీ, నర్సరీలు, స్వచ్ఛభారత్ మిషన్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్, మహిళాశక్తి తదితర అంశాలలో నిర్దేశించుకున్న లక్ష్యాలలో ప్రగతి సాధించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అధికారులను ఆదేశించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ పథకాల ప్రగతిని సంబంధిత అధికారులతో గురువారం కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా కలిసి సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధిహామీ పథకంలో వందశాతం ప్రగతి సాధించాలన్నారు. దివ్యాంగులకు కూడా అవకాశం కల్పించాలన్నారు. ఈజీఎస్ పనులకు సంబంధించి వేతనాల చెల్లింపులలో జాప్యం చేయరాదన్నారు. నర్సరీల లక్ష్యాలను సాధించేందుకు స్థానికంగా వినియోగించే మొక్కలను పెంచాలన్నారు. అదేవిధంగా అటవీశాఖ సహకారంతో న్యూట్రీషన్ ఆయుర్వేదిక్ మొక్కలు పెంచేందుకు యాక్షన్‌ప్లాన్ రూపొందించుకోవాలన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ పథకం కింద ఇంటింటికి సోక్‌పిట్లు, మరుగుదొడ్ల తప్పనిసరిగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా పాఠశాలల్లో ఎమ్మార్పీ సెంటర్లలో గుర్తించి నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పనులన్నీ నాణ్యతతో చేపట్టాలని వాటిపై స్పష్టత ఉండాలన్నారు. గ్రామాలలో చేపట్టే పనులకు ట్రాక్టర్, ట్యాంకర్లను వినియోగించుకోవాలన్నారు. మహిళా శక్తి పథకంలో బ్యాంకు లింకేజీ రుణాలు త్వరితగతిన మంజూరు కొరకు మండల స్థాయిలో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో మాధురి సా, డీఆర్‌డీఏ పీడీ వసంత, డిప్యూటీ సీఈవో సరిత, అదనపు డీఆర్‌డీఏ పీడీలు శ్రీనివాస్, చంద్రశేఖర్, ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయాలకు అతీతంగా నిజమైన లబ్ధిదారులను ఎంపికచేయాలి

**-మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి**

జనగామ టౌన్, అక్టోబరు 24 ప్రభాతవార్త :

ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో గ్రామాలలో రాజకీయాలకు అతీతంగా నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి అన్నారు. గురువారం జనగామలో సీపీఐ జనగామ మండల సమితి సమావేశం కామ్రేడ్ ములకల లక్ష్మయ్య అధ్యక్షత వహించగా రాజారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఇండ్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామనిఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో నిజమైన లబ్ధిదారుల ఎంపికకోసం గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్ చైర్మన్‌గా ఇద్దరు మహిళలు, ఒక ఎస్సీ, ఎస్టీ, ఒక బీసీ, ఒకరు ఇతరులతోకలిసి ఐదుగురు సభ్యులచేత కమిటీ ఏర్పాటు చేయడం జీవో



ద్వారా తెలిపారన్నారు. స్పెషల్ ఆఫీసర్ రాజకీయ వ్యక్తికాదు కావున గ్రామంలో నిజమైన లబ్ధిదారులు అందని రాజకీయాలకు అతీతంగా ఎంపిక చేసి జాబితా ఇవ్వాలని, ఇది ప్రజల ముందు బహిరంగ పర్చాలని దానివలన గ్రామాలలో ఎలాంటి వివాదాలకు తావులేకుండా చేస్తే ప్రజలందరూ హర్షిస్తారని రాజారెడ్డి అన్నారు. నియోజకవర్గానికి 4వేల ఇండ్లు మంజూరు చేస్తానని సీఎం ప్రకటించినట్లుగా వార్తలు వచ్చిన నేపథ్యంలో పేదలు ఎంతో ఆశతో ఉన్నారని, వారందరికీ ఇండ్లు కట్టిస్తే ప్రభుత్వాన్ని ఆదరిస్తారని అన్నారు. సీపీఐపార్టీగా నిజమైన లబ్ధిదారుల ఎంపిక చేసి జాబితా ప్రభుత్వానికి ఇవ్వాలని కార్యకర్తలను కోరారు. అదేవిధంగా రుణమాఫీని రెండు లక్షల పై దాటిన వారందరూ కూడా వెంటనే బ్యాంకులో వేయాలని, వర్షాకాలం, వేసంగి పంటలకు రైతు భరోసా డబ్బులుఇచ్చి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని రాజారెడ్డి కోరారు. గ్రామాలలో పార్టీ సభ్యత్వం త్వరగా పూర్తి చేసి శాఖా మహాసభలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, మండల కార్యదర్శి చెల్లోజు మల్లేశం, లింగాలరాములు, మేడుదుల మల్లేశం, గూళ్ల శ్రీహరి, సిద్దిరాములు, శ్రీనివాస్, గుగులోతురాఘవులు పాల్గొన్నారు.

# విద్యాలయాల్లో ప్రతి విద్యార్థికి నాణ్యమైన భోజనం అందించాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

ప్రభుత్వ విద్యాలయాల్లో ప్రతి విద్యార్థికి నాణ్యమైన భోజనం అందించేలా మండల ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటనలు చేయాలని జిల్లా కలెక్టరన రాహుల్ శర్మ మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, పల్లె ప్రకృతి వనాలు, రహదారుల వెంబడి పిచ్చి మొక్కలు తొలగింపు, స్వచ్ఛదనం-పచ్చదనం, మొక్కల సంరక్షణ చర్యలు, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పరిశీలన తదితర అంశాలపై గురువారం మండల ప్రత్యేక అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మట్లాడుతూ ప్రతి శుక్రవారం ఫుడ్ విత్ చిల్డ్రన్ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాలు చేయాలని ఆదేశించారు అలాగే మెనూ పాటిస్తున్నారా లేదా పరిశీలన చేయాలని, తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు మండల పర్యటనలో తప్పనిసరిగా హాస్టల్స్, పాఠశాలలు తనిఖీ చేయాలని, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయాలని సూచించారు.



నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అనే అంశాలను పరిశీలించి ఎక్కడైనా లోపాలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. తనిఖీలలో అధికారుల దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ పర్యటనలు వల్ల విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు విద్యాప్రమాణాలు పెంపొందించేందుకు దోహదపడుతుందని అన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు

ఐనవోలు,ప్రభాతవార్త

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు అన్నారు.గురువారం నందనం సొసైటీ ఆధ్వర్యంలో రాంనగర్ రైతు వేదక వద్ద చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు హాజరై టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావుతో కలిసి ప్రారంభించారు.అనంతరం టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేని విధంగా ఇచ్చిన మాటకు కట్టుబడి రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికిదక్కిందని కొనియాడారు.కొన్ని సాంకేతిక సమస్యలతో పాటు ఆధార్,బ్యాంకు ఖాతాలోని పేర్లు సరిగా లేకపోవడం వల్ల కొందరికి రైతు రుణమాఫీ కాలేదని త్వరలోనే వారికి కూడా మాఫీ అవుతుందని స్పష్టం చేశారు.గత ప్రభుత్వ పాలనలో కేసీఆర్ ఫామ్ హౌస్‌కే పరిమితమై ప్రజలకు అందుబాటులో లేరని విమర్శించారు.నేడు సీఎం రేవంత్‌రెడ్డి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమం,అభివృద్ధి కోసం పాటు పడుతున్నారన్నారు.అనంతరం టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు మాట్లాడారు.రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్నిసద్వినియోగం చేసుకోవాలని కోరారు.సన్న వడ్లకి కనీస మద్దతు ధర రూ.2,320తో పాటు 500 బోనస్‌తో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు.ఈ సమావేశంలో సొసైటీ నోడల్ ఆఫీసర్ సునీల్‌కుమార్,ఏవో సునీల్‌రెడ్డి,తహశీల్దార్ విక్రమ్‌కుమార్,ఏఈవో హీనా,సొసైటీ డైరెక్టర్లు బిర్రు పద్మ కుమారస్వామి,చిరంజీవి,బొమ్మినేని బుచ్చిరెడ్డి,సీఈవో కోతి సంపత్,మండల నాయకులు,కార్యకర్తలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



# నరకాసుర వధ ఉత్సవాలకు మంత్రికి ఆహ్వానం

## ఉత్సవ కమిటీ అధ్యక్షులు మరుపల్ల రవి

పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 24, ప్రభాతవార్త

ఈనెల 30న దీపావళి పండుగ సందర్భంగా నరకాసుర వధ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మరుపల్ల రవి ఆధ్వర్యంలో మంత్రి కొండా సురేఖను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి ఉత్సవాలకు కొండా దంపతులను ఆహ్వానించారు. మంత్రి చేతుల మీదుగా ఉత్సవాలు ప్రారంభించాలని, ఉత్సవాలకు పెద్దఎత్తున ప్రజలు తరలి వస్తారని, ఇందుకు శాంతిభద్రతలతో పాటు ఉత్సవ ఏర్పాట్లకు కావాల్సిన సదుపాయాలపై కమిటీతో కలిసి అధ్యక్షులు రవి మంత్రికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉర్సుగుట్ట వద్ద ఈనెల 30న దీపావళి పండుగ సందర్భంగా నరక చతుర్ధశి రోజున నిర్వహించనున్న నరకాసుర వధ ఉత్సవాలను ప్రజలు వీక్షించడానికి తగిన ఏర్పాట్లు చేయిస్తానని, ప్రజలు ఇబ్బందులు కలగకుండా పూర్తిస్థాయిలో సదుపాయాలు కూడా కల్పిస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శతపతి శ్యామలరావు, సహాయ కార్యదర్శి ఆవునూరి రామ్మూర్తి, కార్య నిర్వాహక కార్యదర్శి వనం కుమార్, ప్రచార కార్యదర్శి మరుపల్ల గౌతమ్, కుమారస్వామి, మరుపల్ల శివ, తౌటం నర్సింహా, దాసరి రాజు పాల్గొన్నారు.

**ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యకు ఆహ్వానం**

దీపావళి సందర్భంగా ఉర్సు గుట్ట వద్ద ఎంతో వైభవంగా జరగనున్న నరకాసుర వధ ఉత్సవాలకు ముఖ్య అతిధిగా విచ్చేయాలని శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్యను నరకాసుర వధ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మరుపల్లి ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం బస్వరాజు సారయ్యకు పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు.

**నన్నపునేనికి ఆహ్వానం**

దీపావళి సందర్భంగా ఉర్సుగుట్ట వద్ద నిర్వహించే నరకాసుర వధ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరు కావాలని వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేంద్రను ఆహ్వానించారు. ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి ఉత్సవాలకు హాజరు కావాలని ఉత్సక కమిటీ అధ్యక్షుడు కార్పొరేటర్ మారుపల్ల రవి, ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వానించారు.





# ఉత్తమ సర్పంచుల ఆహ్వానానికి ప్రతిపాదనలు

## న్యూఢిల్లీ వీడియో కాన్ఫరెన్సులో వరంగల్ జిల్లా కలెక్టర్

పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 24, ప్రభాతవార్త

స్వాతంత్ర్య దినోత్సవం 2025 సంవత్సరానికి గాను ప్రత్యేక అతిధిగా ఉత్తమ సర్పంచులను ఆహ్వానించుటకు ప్రతిపాదనలు, మార్గదర్శకాలను పంపిచేందుకు గురువారం న్యూఢిల్లీ నుంచి భారత ప్రభుత్వ కార్యదర్శి వి.శ్రీనివాస్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సులో నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద, అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, జడ్పి సీఈఓ రామ్‌రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి కల్పన పాల్గొన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్సు ద్వారా హర్ ఘర్ జల్ యోజన, ప్రధాన మంత్రి అవాస్ యోజన, మిషన్ ఇంద్రధనస్సు, ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన, ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన, ప్రధాన మంత్రి పోషణ యోజన, రైతుల కోసం కిసాన్ క్రెడిట్ కార్డు పథకంలో లబ్దిదారులు లబ్ది పొంది వారి జీవన విధానంతో పాటు ప్రతి గ్రామం ఏ విధంగా అభివృద్ధికి చెరువులో ఉన్నాయో వాటి గురించి ప్రతిజిల్లా నుంచి రెండు గ్రామాలను ఎంపిక చేసి నవంబర్ 30 లోగా నివేదికలు పంపాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్సు అనంతరం కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో అభివృద్ధి చెందిన రెండు పంచాయతీలను ఎంపిక చేసి నిర్ణీత గడువులోగా నివేదికలు సమర్పించాలని పంచాయతీ అధికారి కల్పనను ఆదేశించారు.








# ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలి

## సిపిఎం మండల పార్టీ కార్యదర్శి కాడబోయిన లింగయ్య

ఐనవోలు,ప్రభాతవార్త

మండలంలో ఖాళీగా ఉన్న గ్రామీణ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సిపిఎం మండల పార్టీ కార్యదర్శి కాడబోయిన లింగయ్య,మండల నాయకులు మడిగ నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.మండలంలోని లింగమోరిగూడెం,ముల్కలగూడెంలో ఖాళీగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు.యూపిఏ ప్రభుత్వంలో సిపిఎం పార్టీ పోరాట ఫలితంగా వచ్చిన గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో భాగంగా అసిస్టెంట్లను నియమించకుండా కుట్ర పన్నుతుందని అన్నారు.వెంటనే ఖాళీగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు.

# తహశీల్దారుపై దాడికి యత్నించిన వారిని శిక్షించాలి

చిన్నగూడూరు,అక్టోబర్24,ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లాలోని నెల్లికుదురు మండల తహశీల్దారుపై గురు వారం దాడిచేసి అసభ్య పదజాలంతో దూషించిన ఇసుక మాఫియాపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని మండల తహశీల్దారు, కార్యాలయ సిబ్బంది నల్లబ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాడికి పాల్పడ్డ అక్రమ ఇసుక మాఫియాపై క్రిమినల్ కేసులు పెట్టాలని వారు కోరారు.

# విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరచాలి

## మంత్రి సీతక్క

**ఏటూర్‌నాగారం, అక్టోబర్ 24,ప్రభాతవార్త:** విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, స్రీ,శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పిఎస్ఎస్ పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీకత్క పాల్గొని మౌరిటెక్ వారి సౌజన్యంతో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సరఫరా చేసిన 10 కంప్యూటర్లను జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్. ఐటిడిఎ



పీవో చిత్రా మిశ్రాతో కలిసి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుపైదృష్టి సారించాలని, విద్యార్థి దశ చాలా కీలకమైందని, విద్యార్థులకు భవిష్యత్‌లో విద్య ఎంతో అవసరమని ఆమె అన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ తరహాలో విద్యార్థులకు విద్య అందించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని, ప్రధానోపాధ్యాయులు , ఉపాధా ్యయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# కళ్యాణక్ష్మి,సియం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణి

ప్రభాతవార్త కన్నాయిగూడెం

మండలంలోని గురువారం తహసిల్దారు కార్యాలయంలో తహసిల్దార్ వేణుగోపాల్,కాంగ్రేస్‌పార్టి మండల అధ్యక్ష్యుడు యండి అప్సర్‌పాషా అధ్వర్యంలో పదకొండు మంది కళ్యాణలక్ష్మి లబ్దిదారులకు చెక్కలు పంపిణి చేసారు.అలాగె సియం రిలీఫ్‌పండ్ చెక్కుల పంపిణి చేసారు. తుపాకుల గూడెం గ్రామనికి చెందిన ఈశ్వరికి 31000,భాగ్యకు101750,అలాగె బుచ్చయ్య16000 రుపాయల చెక్కులను అబ్ధిదారులకు అందజేసారు.ఈ కార్యాక్రమంలో కాంగ్రేస్ మండల అధ్యక్షుడు అప్సర్‌పాష,కాంగ్రేస్‌పార్టి ఇంచార్జి జాడి రాంబాబు,మండల విద్యావార్ పి.గణేష్,కాంగ్రేస్ బిసి సెల్ అధ్యక్ష్యుడు గడ్డం నగేష్,కిసాన్ మండల అద్యక్షుడు తాటి రాజ బాబు,మాధాసు రాజేందర్,సినియర్ నాయకులు పూజరి సత్యానా రాయణ, సిధరి సుమన్,మండల కోఆర్డినేటర్ ప్రభాకర్, మేడారం ట్రస్ట్ బొర్డ డైరెక్టర్ శశి, సింగారం గ్రామ అధ్యక్ష్యుడు లచ్చుబాబు,రేవిన్యూ సిబ్బంది.కాంగ్రేస్‌పార్టి కార్యకర్తలు పాల్గోన్నారు.

# పోలీసుఅమరుల త్యాగాలను మరువలేము

**- ఏసీపీ పార్థసారథి**



జనగామ టౌన్, అక్టోబరు 24 (ప్రభాతవార్త) : విధి నిర్వహణలో భాగంగా అమరులైన పోలీసుల త్యాగాలను మరువలేమని ఏసీపీ పి. పార్థసారథి అన్నారు. వరంగల్ సీపీ అంబర్‌కిషోర్ ఝా ఆధ్వర్యంలో జరుగుతున్న పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల ఫాగ్‌డే సందర్భంగా గురువారం సాయంత్రం జాగృతి పోలీస్ కళాబృందం సభ్యులు జనగామ జిల్లాకేంద్రంలోని కమాండ్ కంట్రోల్ రూం దగ్గర చౌరస్తాలో సీఐ దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల సంస్మరణ సభను ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏసీపీ పి.పార్థసారథి హాజరై మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా అమరులైన పోలీసుల త్యాగాలను మరువలేమని, విధి నిర్వహణలో అంతర్గత భద్రతను కాపాడే పనిలో ప్రజల కోసం ప్రాణాలను ఫణంగా పెట్టి మరణించి పోలీసువారిని స్మరించుకోవడం మనకర్తవ్యం అన్నారు. ప్రతీ ఒక్కరు ఏ ఆపదకైనా ఆశ్రయించేది పోలీసులనే అన్నారు. జిల్లాలో క్రైమ్ రేట్ తగ్గించడంలో ప్రతీ ఒక్క పోలీస్ అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. ఈసందర్భంగా జాగృతి పోలీస్ కళాబృందం సభ్యులు అమరులైనపోలీసుల త్యాగాలను స్మరిస్తూ పాటలు పాడుతూ పోలీసుల సేవలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎస్ఐ శ్వేత, హెడ్‌కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్ళు, ప్రయాణీకులతోపాటు ప్రజలు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

పాలకుర్తి, అక్టోబరు 24 (ప్రభాతవార్త) :



పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్‌శాఖ, రెవెన్యూ, ఇరిగేషన్‌శాఖ, ఐటీడీఏ అధికారులతో కలిసి గురువారం సమీక్షా సమావేశంను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి నిర్వహించారు. సమావేశంలో డీఈలు, ఏఈలు, రెవెన్యూ వివిధ శాఖల సంబంధిత అధికారులు పాల్గొన్నారు. సమీక్షలో అధికారులతో నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి చర్చించారు. ముఖ్యంగా పాలకుర్తి మండలంలోని పాలకుర్తి చెన్నూరు రిజర్వాయర్ అభివృద్ధి, వివిధ మండలాల్లోని గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణం, నూతన గ్రామపంచాయతీ భవనాలపై తాగునీరు, సాగునీరు గ్రామాల్లో నెలకొన్న సమస్యలతోపాటు పలు అభివృద్ధికి సంబంధించి అధికారులతో చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడుతున్నదని, అందుకు అధికారులు బాధ్యతతో పనిచేయాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అధికారులకు సూచించారు.

# ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

పాలకుర్తి, అక్టోబరు 24 (ప్రభాతవార్త) : పాలకుర్తి మండలకేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుచేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డికి గురువారం వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమ మాట్లాడుతూ మండలంలో పేద, మధ్యతరగతికి చెందిన విద్యార్థులు ఉన్నారని, ప్రైవేటు విద్యాసంస్థలకు ఫీజులు చెల్లించలేక విద్యార్థుల తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారని, మండలంలో ప్రభుత్వ జూనియరన కళాశాల ఏర్పాటు చేసి పాలకుర్తి మండలంలో పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాల్సిందిగా కోరుకుంటున్నామని, అలాగే మండలంలో ఉన్న ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో కనీస మౌళిక సదుపాయాలు కల్పించాలని, మండలంలో ఉన్న మారుమూల గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శిలు మామిడాల రమేష్, యాకన్నరాథోడ్, జిల్లా నాయకులు ఆర్య తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

బచ్చన్నపేట, అక్టోబరు 24 (ప్రభాతవార్త) :



బచ్చన్నపేట మండలంలోని నారాయణపురం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పంచాయతీ కార్యదర్శి దేవీప్రసాద్, ఐకేపీ సీసీ తిరుమల ప్రారంభించారు. కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కేంద్రం నిర్వాహకులకు సంబంధిత అధికారులకు వారు సూచించారు. అనంతరం రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ గ్రామశాఖ అధ్యక్షులు పరిదె శ్రీనివాస్, సీసీలు తిరుమల, వీవో అధ్యక్షురాలు జంగిటి కమల, జంగిటి మంజుల, కొనుగోలు కమిటీ నిర్వాహకులు ఇండ్ల లక్ష్మీ, దేవేంద్ర, మాసపేట కనకలక్ష్మీ, వీవోఏలు కొండం లావణ్య, ప్రేమలత, మహిళా సంఘాల ప్రతినిధులు రైతులు, హమాలీలు, ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌పార్టీలో పలువురి చేరిక

బచ్చన్నపేట, అక్టోబరు 24 (ప్రభాతవార్త) :



బచ్చన్నపేట మండలం నాగిరెడ్డిపల్లి గ్రామం నుంచి తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌పార్టీ ప్రజాపాలనకు జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి నియోజకవర్గం అభివృద్ధికై అలుపెరుగని కృషి, పట్టుదల చూసి ఆకర్షితులైన పలువురు బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి సమక్షంలో నాగిరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు కె.రాములు ఆధ్వర్యంలో ఇరుగు ప్రకాష్, పౌల్ట్రీ ఫామ్ జనగామ జిల్లా అధ్యక్షులు శ్రీరాములు కిషన్ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, మంగోల అరుణ్, గురజకుంట బాబు, ఎస్.రణధీర్‌లకు జనగామ కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పార్టీకండువా కప్పి ఆహ్వానించారు. జనగామ జిల్లా ఉపాధ్యక్షులు, గంగం నరసింహారెడ్డి, జిల్లెల దయాకర్‌రెడ్డి, రామిని మదన్మోహన్, ఎద్దు హరీష్, టి.భాస్కర్‌రెడ్డి, జి.మల్లేష్, దత్తు నరేష్‌కుమార్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# సోమనర్సమ్మ కుటుంబాన్ని పరామర్శించిన మాజీమంత్రి

దేవరుప్పుల, అక్టోబరు 24 (ప్రభాతవార్త) :



దేవరుప్పుల మండలం ధర్మాపురం గ్రామానికిచెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పోతుగంటి యాదగిరి తల్లి సోమనర్సమ్మ మరణించగా గురువారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు యాదగిరి ఇంటికి వెళ్లి సోమనర్సమ్మ మృతిపట్ల ఆమె చిత్రపటానికి పూలుచల్లి నివాళులర్పించారు. అనంతరం యాదగిరిని, కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మండల, గ్రామపార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి, దేవరుప్పుల, తరిగొప్పుల, లింగాలఘణపురం

# నేడు పోలీసు స్మారకవారోత్సవాలలో భాగంగా రక్తదాన శిబిరం

జనగామ టౌన్, అక్టోబరు 24 (ప్రభాతవార్త) : పోలీసు అమరవీరుల స్మారక వారోత్సవాల సందర్భంగా ఈనెల 25 (శుక్రవారం) రోజున ఉదయం 8గంటలకు జనగామ ఏసీపీ కార్యాలయం ఆవరణలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని జనగామ సీఐ పి.దామోదర్‌రెడ్డి, ఐఆర్‌సీఎస్ జనగామ జిల్లా చైర్మన్ డాక్టర్ డి.లవకుమార్‌రెడ్డి గురువారం సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా రక్తదాతలు రెడ్‌క్రాస్ సభ్యులు, లయన్స్, యువజన, మహిళ తదితర సేవాసంస్థల సభ్యులు పాల్గొని ఈ రక్తదాన శిబిరంను విజయవంతం చేయాలని కోరారు.

# పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీచేసిన డీసీపీ

చిల్పూరు, అక్టోబరు 24 (ప్రభాతవార్త) :



చిల్పూరు మండలంలో ఉన్న పోలీస్‌స్టేషన్‌ను గురువారం డీసీపీ రాజమహేంద్రనాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా పోలీస్‌స్టేషన్‌లో ఉన్న ఎఫ్ఐఆర్ కేసులకు సంబంధించిన ఫైల్స్,



కానిస్టేబుల్ ట్రక్కు బాక్సులను, వారి దుస్తులను పరిశీలించారు. ఈసందర్భంగా పోలీసులకు సంబంధించిన బాధ్యతలు విషయాలు తెలియచేశారు. అనంతరం పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏసీపీ భీమ్‌శర్మ, సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ సిరిపురం నవీన్‌కుమార్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ పొలంబాట

కురవి, అక్టోబర్24, (ప్రభాతవార్త): మండలంలోని రామచంద్రాపురంలో గురువారం విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో డిఈ విజయ్ పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ట్రాన్స్‌ఫార్మర్‌లు, విద్యుత్ స్థంభాలను రైతులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు తమ మోటార్లకు నాణ్యమైన సర్వీస్ వైర్‌ను ఉపయోగించుకోవాలన్నారు. అదే విధంగా మోటార్లకు కెపాసిటర్లు బిగించుకోవాలని సూచించారు. కాగా రైతులు అధిక లోడు ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌లను మార్చాలని, ఎత్తు తక్కువ, విరిగిన విద్యుత్ స్థంభాలను మార్చాలని కోరారు.



# మార్క్సిజం, అంబేద్కర్ ఆలోచన విధానమే దేశానికి ప్రత్యామ్నాయం

నర్సంపేట, అక్టోబర్ 24, ప్రభాతవార్త



మార్క్సిజం, అంబేద్కర్ ఆలోచన విధానమే దేశానికి ప్రత్యామ్నాయమని ఎంసిపిఐయు డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి అన్నారు. శుక్రవారం నాగుర్లపల్లి గ్రామంలో ఓంకార్ 16వ వర్ధంతి కార్యక్రమంలో తొలుత ఓంకార్ 16వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు సామాజిక శక్తుల ఐక్యత సరైన ప్రత్యామ్నాయమని, అంబేద్కర్ ఆలోచన విధానంతో వర్గ నిర్మూలన సాధించాలని బహుజనులకు రాజ్యాధికారి కోసం పోరాటం కొనసాగించాలన్నారు. 77 స్వతంత్ర్య భారతదేశంలో ఆకలి, దారిద్రం, నిరుద్యోగం, ఆత్మహత్యలు, అత్యాచారాలతో పాటు కుల, మత, ప్రాంతీయ తత్వాలతో కేంద్రంలోని బిజెపి హింసను ప్రోత్స హిస్తుందన్నారు. బిజెపి అనుసరిస్తున్న ఫాసిస్టు మనువాద విధానాలకు సెక్యూలర్ ముసుగులో ఉన్న కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకంగా శ్రామిక వర్గ ఐక్య పోరాటాల బలోపేతం కోసం దేశ ప్రజలు సన్నద్ధం కావాలన్నారు. ఎంసిపిఐ(యు) జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం డివిజన్ నాయకులు అనుముల రమేష్, గుర్రం రవి, నాగుర్లపల్లె గ్రామ పార్టీ కార్యదర్శి జవాజి చంద్రమౌళి, కందికొండ నరసింహస్వామి, కనుగంటి చంద్రమౌళి, కొమురయ్య పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## గాయపడిన గీత కార్మికుడిని ప్రభుత్వం ఆదుకోవాలి

నర్సంపేట, అక్టోబర్ 24, ప్రభాతవార్త



గాయపడిన గీత కార్మికుడిని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్‌గౌడ్ డిమాండ్ చేశారు. దుగ్గొండి మండలం చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన గద్దమీది చేరాలు అనే గీత కార్మికుడు గురువారం మల్లంపల్లి గ్రామ తాటి వనంలో వృత్తిలో భాగంగా తాటిచెట్టు ఎక్కి దిగుతుండగా ప్రమాదవశాత్తు కింద పడి గాయాలు పాలుకాగా రమేష్‌గౌడ్‌తో పాటు పలువురు గీతకార్మిక సంఘం నాయకులను ఆయనను పరామర్శించారు. ఆయనను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గుండెబోయిన రమేష్‌గౌడ్, గద్దమీది ఐలయ్యగౌడ్, గద్దమీది అశ్విన్‌గౌడ్, అన్వేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## టప్ మండల సమావేశం విజయవంతం చేయాలి

నల్లబెల్లి, అక్టోబర్ 24, ప్రభాతవార్త



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నల్లబెల్లి మండల సమావేశం ఈ నెల 27న మండల కేంద్రంలో రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం నిర్వహించడం జరుగుతుందని ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు తంగెళ్ల భాస్కర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికలకు ముందు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామిని ఇప్పటి వరకు నెరవేర్చక పోవడంతో దాదాపు సంవత్సర కాలం కావస్తున్న ఎలాంటి పురోగతి లేకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి సంబంధించిన ఉద్యమం కోసం జరిగే సమావేశానికి టప్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడంతో పాటు సలహాలు, సూచనలు అందజేయాలని ఆయన కోరారు.

## రైతులు కొనుగోలు చేసిన సరుకులకు రశీదు తప్పనిసరి

నల్లబెల్లి, అక్టోబర్ 24, ప్రభాతవార్త



రైతులకు విక్రయించిన పురుగుల మందులకు, ఎరువులకు షాపు యజమానులు తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని మండల ఇంచార్జి వ్యవసాయాధికారి శశికాంత్ పేర్కొన్నారు. మండలంలోని పలు గ్రామాలలో ఫర్టిలైజర్ షాపులను గురువారం ఆయన ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా షాపుల్లోని రికార్డుల తనిఖీ చేయడంతో పాటు స్టాకు రిజిస్టర్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయశాఖ వరంగల్ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశానుసారం ఫర్టిలైజర్ షాపుల్లో తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఇందులో భాగంగా షాపు యజమానులకు పలు సూచనలు చేయడం జరిగిందన్నారు. రైతులు కొనుగోలు చేసిన ఎరువులు, పురుగుల మందులకు డీలర్లు తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని లేని పక్షంలో వారిపై చర్యలు తప్పవన్నారు. ప్రతి షాపులో స్టాక్ బోర్డుతో పాటు విక్రయించే వస్తువులకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు పొందుపరచాలని ఆయన ఆదేశించారు. లేని పక్షంలో షాపుల లైసెన్స్ ఉన్నతాధికారుల ఆదేశానుసారం రద్దు చేయడం జరుగుతుందన్నారు. వీరి వెంట ఏఈవోలు తదితరులు ఉన్నారు.

## అన్నపై తమ్ముడి దాడి

నర్సంపేట, అక్టోబర్ 24, ప్రభాతవార్త

కుటుంబ కలహాలతో అన్నపై తమ్ముడు దాడి చేసి గాయపర్చిన ఘటన మండలంలోని ఇటుకాలపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్ఐ రాజు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బుర్ర వెంకటేశ్వర్లుపై తన తమ్ముడు దాడి చేసి గాయపరిచారని తెలిపారు. వెంకటేశ్వర్లు కుమారుడు శ్రావణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పద్మశాలి చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

-కూచన రవీందర్ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు

నర్సంపేట, అక్టోబర్ 24, ప్రభాతవార్త



తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సంపేట పట్టణానికి చెందిన కూచన రవీందర్ నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా రవీందర్ మట్లాడుతూ చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా మగ్గాలపై జీవనం సాగిస్తున్న పద్మశాలీల సమస్యలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. తనపై నమ్మకంతో రాష్ట్ర ఉపాధ్యక్షులు నియమించిన రాపోలు వీరమోహన్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

## మెండ్రాతి రవి మరణం సిపిఐ పార్టీకి తీరని లోటు

నర్సంపేట, అక్టోబర్ 24, ప్రభాతవార్త



సిపిఐ నర్సంపేట మండల సమితి మెండ్రతి రవి మరణం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐకి తీరని లోటని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంజాల రమేష్ అన్నారు. మాదన్నపేట రోడ్డు సిపిఐ కాలనీవాసి సిపిఐ నర్సంపేట మండల సమితి సభ్యులు అఖిల భారత యువజన సమైక్య జిల్లా నాయకులు డెంగ్యూ జ్వరంతో ఉదయం ఎంజిఎం ఆసుపత్రిలో మరణించారు. పార్థీవ దేశంపై కమ్యూనిస్టు ఎర్రజెండా కప్పి ఆయనకు ఘనమైన నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అక్కపెల్లి రమేష్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు గద్దం యాకయ్య, మియాపురం గోవర్ధన్, కందిక చెన్నకేశవులు, పాలక కవిత, సిపిఐ నాయకులు గద్దం నాగరాజు, బాదరబోయిన యాదగిరి, పిట్టల సతీష్ వడ్లకొండ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాప్రభుత్వం అంటేనే కాంగ్రెస్ ప్రభుత్వం

-ఎమ్మెల్యే దొంతి

నల్లబెల్లి, అక్టోబర్ 24, ప్రభాతవార్త



ప్రజా ప్రభుత్వం అంటేనే కాంగ్రెస్ ప్రభుత్వమని కాంగ్రెస్ ప్రభుత్వంలోనే తప్పా ఏ ప్రభుత్వం హయాంలో ప్రజలకు నేరుగా సంక్షేమ పథకాలు అందలేదని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నారక్కపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు తప్పని లక్ష్మీనారాయణ గురువారం ఎమ్మెల్యే దొంతి ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు కండువా కప్పిన ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దొంతి మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతాయని ఈ నేపథ్యంలో ప్రజలు సైతం కాంగ్రెస్ ప్రభుత్వానికి స్వాగతించి ఆశీర్వదిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ వైపు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకోవడం తన బాధ్యతని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మాలోతు రమేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తారు శేఖర్‌గౌడ్, మండల కార్యదర్శి జెట్టి రాంమూర్తి, మాజీ ఎంపిటిసి గుండాల రాజకొమురయ్య, మాజీ ఉపసర్పంచ్ వద్దూరి రమేష్, నాయకులు కోడూరు రాజసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివారం తోటి సేవా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

నర్సంపేట, అక్టోబర్ 24, ప్రభాతవార్త



మండలంలోని మాదన్నపేట గ్రామ ఆదివారం తోటి సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని గ్రామంలో ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా సోమ ఆరయ్య, షద్మకి గోవిందు, ముఖ్య సలహాదారులుగా ఆకుల వీరస్వామి, అధ్యక్షులుగా ఆకుల కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా గుర్రం రవి, కోశాధికారిగా ఆకుల రాజశేఖర్, కార్యవర్గ సభ్యులుగా సోమ రవి, ఆకుల వెంకటస్వామి, ఆకుల రాజేందర్, ఆకుల శ్రీకాంత్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కమిటీ కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ పోరాడుతామన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

**-భూపాలపల్లి డిఎస్పీ ఏ.సంపత్ రావు**

*చిట్యాల, అక్టోబర్ 24, ప్రభాతవార్త*

చిట్యాల టేకుమట్ల మండలాల సరిహద్దుల్లోని మానేరు వాగు అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని భూపాలపల్లి డిఎస్పీ ఏ సంపత్ రావు హెచ్చరించారు. ఈ మేరకు గురువారం మానేరు వాగు పరివాహక ప్రాంతాలైన కాల్వపల్లి, కలికోటపల్లి గ్రామాలను డిఎస్పి సంపత్ రావు, తహసిల్దార్ హేమ, సీఐ మల్లేష్ తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ..ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. వాహనాలను నంబర్ ప్లేట్లు తప్పకుండా ఉండాలని, అదేవిధంగా వాహనాలకు ఇన్సూరెన్స్‌లు కలిగి ఉండాలని అన్నారు. మైనర్లు వాహనాలను నడిపితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నిబంధనలను అతిక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వారి వెంట ఎస్సై శ్రావణ్ కుమార్, పోలీస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. చిట్యాల మరియు టేకుమట్ల మండల మండల పరిధిలోని మానేరు పరివాహక ప్రాంతంలో అక్రమంగా రాత్రిపూట ఇసుక తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈరోజు చిట్యాల సిఐ మల్లేష్, ఎస్ఐ శ్రావణ్ కుమార్ మరియు రెవెన్యూ, పోలీస్ సిబ్బందితో కలిసి కల్వపల్లి కలికోట ప్రాంతాలలో తిరిగారు. ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా తమ తమ అవసరాలకు ఇసుక వాడుకోవాలని అంతేకానీ అక్రమంగా లాభార్జన ధ్యేయంగా వ్యాపారం చేస్తే క్రిమినల్ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. మరిఉ వాహనాలకు తప్పనిసరిగా నంబర్ ప్లేట్ నిబంధనలు ప్రకారం బిగించుకోవాలని డ్రైవర్ లైసెన్స్ కలిగి ఉండాలని అలాగే ఇన్సూరెన్స్ తప్పకుండా తీసుకోవాలని లేనియెడల అట్టి వాహనాలను సీజ్ చేసి మోటర్ వెహికల్ చట్ట ప్రకారం చర్యలు చేపడతామని స్థానిక మీడియాకు తెలియజేశారు.



# భూములకు సరిహద్దులు కేటాయించాలి

**-రైతుల వినతిపత్రం**

*చిట్యాల, అక్టోబర్ 24, ప్రభాతవార్త*



మండలంలోని కైలాపూర్ శివారులో గత 40 సంవత్సరాల క్రితం ప్రభుత్వం తమకు ఇచ్చిన భూములకు సరిహద్దులు కేటాయించాలని మండల కేంద్రంలోని రామ్ నగర్ కాలనీకి చెందిన దళిత రైతులు గురువారం తహసిల్దార్ హేమకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తమ భూములకు ప్రభుత్వ సర్వేయర్లచే సరిహద్దులు చూపించాలని గత రెండు నెలల క్రితం అనగా ఆగస్టు 30న హైదరాబాదులోని సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు రాష్ట్ర స్థాయి అధికారులు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాము వెళ్లి దరఖాస్తు ఇచ్చామని తెలిపారు. దాంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ మండల స్థాయి అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. భూములకు మీ సేవలో ఎఫ్ లైన్ ద్వారా దరఖాస్తు చేస్తే తమ భూములకు ప్రభుత్వం సర్వేయర్లచే సరిహద్దులు నిర్ణయించేలా చర్యలు తీసుకుంటామని అధికారులు చెప్పినట్లుగా చెప్పారు. ఇప్పటికైనా తమ భూములకు ప్రభుత్వ సర్వేయర్లచే సరిహద్దులు చూపించే విధంగా మండల తాసిల్దార్ అధికారులు సహకరించాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో రాంనగర్ దళిత కాలనీ రైతులు ఆరేపల్లి నరసింహరాములు శనిగరపు మొగిలి దాసరపు సాంబయ్య కట్కూరి కుమార్ ఆరేపల్లి లక్ష్మయ్య మైదం రాజ్ కుమార్ సరిగొమ్ముల వేణు సరిగొమ్ముల సమ్మయ్య గుర్రం తిరుపతి కండె రమేష్ నరసయ్య కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలతోనే నేరాల నియంత్రణ

**-కాటారం ఎస్సై మ్యాక అభినవ్**

**-గుమ్మల్లపల్లిలో సీసీ కెమెరాల పట్ల అవగాహన**

*కాటారం, అక్టోబర్ 24, ప్రభాతవార్త*

సీసీ కెమెరాలతోనే నేరాల నియంత్రణ సాధ్యపడుతుందని కాటారం ఎస్సై మ్యాక అభినవ్ అన్నారు. గురువారం కాటారం మండలంలోని గుమ్మల్లపల్లి గ్రామ ప్రజలతో మమేకమై నేరాల నియంత్రణ దిశగా వారు మాట్లాడారు. ప్రధాన కూడలిలలో ప్రతి ఒక్కరు ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటుచేసుకుంటే అసాంఘిక కార్యక్రమాలకు తావునివ్వకుండా ఉంటుందని పేర్కొన్నారు. కావున పోలీసులవలే ప్రతి గ్రామంలో సంఘటితంగా నేరాల నియంత్రణ ధ్యేయంగా ప్రతి ఒక్క ప్రజానీకం సహృదయంతో సహకరించుకొని సీసీ కెమెరాల ఏర్పాటుకు దోహదపడాలని కోరారు. అదేవిధంగా తమ గ్రామాలను నేర నిర్మూలన గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్క గ్రామ ప్రజానీకం సహకారాలు మెండుగా ఉండాలని, తద్వారా గ్రామాల్లో నేరాలు జరిగే అవకాశాలు అత్యల్పంగా ఉండే అవకాశాలు ఉంటాయని కాటారం ఎస్సై మ్యాక అభినవ్ తెలిపారు. వారి వెంట పోలీస్ సిబ్బంది, స్థానిక గ్రామ ప్రజలు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఆయా రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



# కోటగుళ్ల గణపేశ్వరునికి డాక్టర్ స్నిగ్ధ ప్రత్యేక పూజలు

*గణపురం, అక్టోబర్ 24, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళలో గురువారం సాయంత్రం భూపాలపల్లి పట్టణంలోని సాయి రత్న హాస్పిటల్స్ నిర్వాహకురాలు డాక్టర్ స్నిగ్ధ బొమ్మసాని కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కోటగుళ్ళు గోశాల గోమాతలకు డాక్టర్ స్నిగ్ధ దాన బస్తాలను పండ్లను అందజేశారు. అనంతరం అర్చకులు నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు.



# జయశంకర్ వార్త

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## ఫారా మెడికల్ కోర్సులకు దరఖాస్తులు

*భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 24, ప్రభాతవార్త*

భూపాలపల్లి ప్రభుత్వ మెడికల్ కాలజీ నందు తెలంగాణ రాష్ట్ర పారా మెడికల్ బోర్డు హైదరాబాద్ ఉత్తర్వుల మేరకు డిఎంఎల్‌టి మరియు డిఈసీజి ఫారా మెడికల్ కోర్సులకు అడ్మిషన్ పొందడానికి 30.10.2024 వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయని ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తుతో పాటు అన్ని సర్టిఫికెట్స్ మరియు ఆధార్ కార్డు స్వీయ ధృవీకరణతో జతపరచాలని ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలిపారు. అప్లికేషన్లో తప్పుడు సమాచారం, అడ్మిషన్‌కు అవసరమయ్యే సర్టిఫికెట్స్ సమర్పించని యెడల దరఖాస్తు తిరస్కరించబడుతుందని తెలిపారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన శివాని

**-అభినందించిన డీఈవో, ప్రిన్సిపాల్**

*చిట్యాల, అక్టోబర్ 24, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల/కళాశాలలకు చెందిన జి శివాని వాలీబాల్ క్రీడల్లో తన క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి, రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ గోల్కొండ బిక్షపతి తెలిపారు. ఈనెల 20న హనుమకొండలోని జెఎన్ఎస్ఆర్ స్టేడియంలో జరిగిన అండర్ 17 విభాగంలో ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ క్రీడోత్సవాల్లో పాల్గొని , భూపాలపల్లి జిల్లా నుండి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 28న పెద్దపల్లి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడల పోటీల్లో జిల్లా నుండి పోటీల్లో పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు.వ ఈ మేరకు శివానిని డీఈవో రాజేందర్, ఎస్‌జిఎఫ్‌ఐ కార్యదర్శి రమేష్, ప్రిన్సిపాల్ బిక్షపతితో పాటు పిడి, పిఈటిలు వెన్నెల, శారదలు అభినందించారు.

## ఎటువంటి అనుమతుల్లేకుండా మట్టి తోలకాలు

*బయ్యారం,అక్టోబర్24,ప్రభాతవార్త:*



బయ్యారం మండలంలో గత కొన్ని రోజులుగా ఎటువంటి అనుమతుల్లేకుండా జెసిబిలతో ట్రిప్పర్‌ల ద్వారా మట్టి తోలకాలు యదెచ్ఛగా నిర్వహిస్తున్నారు. మట్టి తోలకాలు నిర్వహించాలంటే పట్టాభూమి యజమాని, స్థానిక రెవెన్యూ, మైనింగ్ అధికారుల అనుమతి పొంది తోలకాలు నిర్వహించాలి. అవేవి లెక్కచేయకుండా అక్రమార్కులు మండలంలోని చర్లపల్లి పంచాయతీ పరిధిలో రామచంద్రాపురం ప్రధాన రహదారి ప్రక్కనే రైతు పట్టా భూమిలో ట్రిప్పర్ మట్టి లోడ్ మూడు నుండి నాలుగు వేల వరకు ఇంటి నిర్మాణాలకు, రియల్ ఎస్టేట్ భూములకు మట్టిని తరలిస్తూ క్యాష్ చేసుకుంటున్నారు. ప్రభుత్వ ఆదేశాలు బేఖాతర్ చేస్తూ తమ ఇష్టం వచ్చినట్లుగా మట్టి తోలకాలు జరుపుతూ యదెచ్ఛగా మట్టిని మాయం చేస్తున్నారు.

**-తహశీల్దారు బి.విజయ వివరణ:**

తహశీల్దారును వివరణ కోరగా మండలంలో మట్టి తోలకాలుకు ఎలాంటి అనుమతులు లేవని తెలిపారు. మైనింగ్ శాఖ అధికారుల ద్వారా అనుమతులు తీసుకోవాలని బుదలిచ్చారు.

# అంజయ్యను అభినందించిన ఎస్పి

మహబూబాబాద్,అక్టోబర్24,(ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమిలో ఈ నెల 16 నుండి 19వరకు జరిగిన తెలంగాణ రాష్ట్ర ఫస్ట్ పోలీస్ డ్యూటీ మీట్‌లో భద్రాద్రి జోన్ మహబూబాబాద్ జిల్లా బిడి టీమ్‌లో పనిచేస్తున్న కె.అంజయ్య గోల్డ్‌మెడల్ సాదించాడు. ఈ మేరకు సిఐడి చీఫ్ శిఖాగోయల్, పోలీస్ అకాడమి డైరెక్టర్ అభిలాషబిస్త్ అండ్ అడిషనల్ డిజి స్వాతి లక్రా చేతుల మీదుగా గోల్డ్‌మెడల్ అందుకున్నాడు. విఐపిలు, వివిఐపిలు ఒక



ప్రదేశానికి వచ్చినప్పుడు వారు ఉండే రూమ్‌ను ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లేకుండా చూసుకునే విదానంలో తెలంగాణ రాష్ట్రం నుండి 7జోన్లు, 5కమిషనరేట్‌లు పాల్గొన్నాయి. ఇందులో మహబూబాబాద్ జిల్లాకు చెందిన అంజయ్యకు గోల్డ్‌మెడల్ రావడం సంతోషకరమని జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్ గురువారం అంజయ్యను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

## నవంబర్ 2న సామాజిక విశ్లేషణ సర్వే

మహబూబాబాద్,అక్టోబర్24,(ప్రభాతవార్త):



తెలంగాణ బిసి కమిషన్ ఆదేశాల మేరకు అన్ని సామాజిక వర్గాల విశ్లేషణ సర్వేను పకడ్బందీగా నిర్వహించుటకు నవంబర్ 2న హన్మకొండ కలెక్టరేట్‌లో ఉదయం 10గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు సామాజిక వర్గాల విశ్లేషణ సర్వేను నిర్వహిస్తున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి నర్సింహస్వామి గురువారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని కులాల సామాజిక వర్గాల సర్వేపై వారి కులాల్లో ఉన్నటువంటి సమస్యలు, రాజకీయ, ఆర్థిక, సామాజిక, అభ్యర్ధనలు వినతిపత్రాలు ఇచ్చేవారు, ప్రభుత్వం నిర్దేశించిన ఫార్మట్ ధరఖాస్తు చేయాలని, ఒక్కొక్కరు 6సెట్లతో పాటు అఫిడవిట్ సమర్పించాల్సి ఉంటుందన్నారు. మహబూబాబాద్ జిల్లాలోని అన్ని సామజాఇక వర్గాల కులాల ప్రతినిధులు, ప్రజలు ఈ సమావేశంలో పాల్గొనవచ్చని తెలిపారు.

## పేద ప్రజల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### -ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్

మరిపెడ,అక్టోబర్24,(ప్రభాతవార్త):



పేద ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషిచేస్తుందని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రునాయక్ అన్నారు. గురువారం మున్సిపాలిటి కేంద్రంలోని ఆడిటోరియంలో లబ్ధిదారులకు షాదీముబారక్, కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నిల్లో ఇచ్చిన హామిలను తూచాతప్పకుండా అమలు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందేలా ప్రతి కార్యకర్త కృషిచేస్తున్నారని తెలిపారు. ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని త్వరలో కొత్త రేషన్‌కార్డులను అర్హులందరికి పంపిణీ చేస్తామని ఎవరు అధైర్యపడొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, జిల్లాపార్టీ నాయకులు వంటికొమ్ము యుగంధర్‌రెడ్డి, నాయకులు రవీందర్‌రెడ్డి, తాజుద్దిన్, రవినాయక్, ఐలమల్లు, అప్జల్, విజయ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అనాధలకు సేవ చేయడం అభినందనీయం

### -కాంగ్రెస్ జిల్లా నాయకులు వంటికొమ్ము యుగంధర్‌రెడ్డి

మరిపెడ,అక్టోబర్24,(ప్రభాతవార్త):



సమాజ సేవ చేసేవారు అరుదుగా ఉంటారని అలాంటి వారిలో జన వికాస స్వచ్ఛంద సేవాసంస్థ ఒకరని కాంగ్రెస్ జిల్లాపార్టీ నాయకులు వంటికొమ్ము యుగంధర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆ సంస్థ ఆధ్వర్యంలో అనాధలకు, వృద్దులకు, దివ్యాంగులకు బట్టలు, నిత్యవసర సరకులు, బియ్యం పంపిణీ చేశారు. దంతాలపల్లి జనవికాస స్వచ్ఛంద సేవా సంస్థ మేనేజర్ కందునూరి సుకన్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యుగంధర్‌రెడ్డి మాట్లాడుతూ కన్న తల్లిదండ్రులను వదిలేస్తున్న ఈ రోజుల్లో అనాధలను హక్కునచేర్చుకొని వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటూ సేవ చేస్తేన్న సంస్థ వారికి వారందరూ రుణపడి ఉంటారన్నారు. సంవత్సరానికి ఒకసారి వారందరిని ఒకచోటకు చేర్చి వారి సాదక బాదకాలు అర్థంచేసుకొని వారికి కావాల్సిన వస్తువులను పంపిణీ చేయడం గర్వించదగ్గ విషయం అన్నారు. అనాధలను ఆదుకుంటున్న వారికి కృతజ్ఞతలు తెలిపారు. దాతల సహకారంతో స్వచ్ఛందంగా వాలంటీర్స్ సేవ చేయడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాఏజెన్సి ప్రొప్రైటర్ ఉప్పల కృష్ణమూర్తి, సీతా మహాలక్ష్మి, ఉప్పల సత్యం, కృష్ణవేణి, నాగేశ్వర్‌రావు, మాధవిలత, భద్రయ్య, సుభద్ర, రవి, నీల, బాలవికాస కోఆర్డినేటర్లు జుజ్జూరి ఉపేంద్ర, దొనికెన ఉపేంద్ర, వరలక్ష్మి, ఉష, సమ్మక్క, ప్రమీల, విజయ, రాజేశ్వరి, స్వాతి, భారతమ్మ, లలిత, పుష్ప, వినోద, ఉష, కలమ్మ, కేదార తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ హరిత దీక్ష భావి తరాలకు ఆక్సిజన్ రక్ష

### -హరితమిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,అక్టోబర్24,(ప్రభాతవార్త):



అమ్మ హరిత దీక్ష భావి తరాలకు ఆక్సిజన్ రక్ష అని హరితమిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న అన్నారు. గురువారం ప్రజా హృదయం స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఫాతిమా చర్చ్ ఆవరణలో మానసిక వికలాంగులు 16మందికి హరిత దీక్ష ఇచ్చి వారి తల్లుల పేరుతో మొక్కలను నాటించారు. ఈ సందర్భంగా చర్చ్ ఫాదర్ సైమన్ మాట్లాడుతూ రాబోయే భావితారాలకు స్వచ్ఛమైన గాలిని ఇవ్వడం కోసం తల్లుల పేరు మీద లక్ష మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తూ మా చర్చి ఆవరణలో దైద వెంకన్న మొక్కలు నాటించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో చర్చ్ ఫాదర్స్ ఫాదర్ పాల్‌రాజ్, ఫాదర్ పీటర్, సిస్టర్స్, మానసిక వికలాంగులు పాల్గొన్నారు.

## పేదల పక్షాన పోరాడేది ఎర్రజెండా

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,అక్టోబర్24,(ప్రభాతవార్త):



పేదల పక్షాన పోరాడేది ఒక్క ఎర్రజెండా మాత్రమేనని సిపిఐఎం నాయకులు సూర్నపు సోమయ్య అన్నారు. గురువారం మున్సిపాలిటి పరిధిలోని ఎల్.బి.జి నగర్‌లో బడుగుల లక్ష్మయ్య అధ్యక్షతన నిర్వహించిన సిపిఎం 7వ మహసభలో వారు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై నిరంతరం పోరాడుతామన్నారు. కేంద్రంలో బిజెపి మూడవసారి అధికారంలోకి వస్తే దేశంలో నిరుద్యోగాన్ని నిర్మూలిస్తామని, నల్లధనాన్ని వెనక్కి తెస్తామని, పేదరికాన్ని రూపుమాపుతామని ప్రపంచంలోనే భారతదేశాన్ని నెంబర్ వన్‌గా చేస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి రాగానే ఇచ్చిన హామిలన్ని తుంగలో తొక్కారని విమర్శించారు. దేశసంపదను కార్పోరేట్ సంస్థలకు దోచిపెడుతుందని రాబోయే రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ మహసభలో సమ్మెట రాజమౌళి, సీతారాంనాయక్, అల్లి శ్రీనివాస్, నాగన్న, శ్రీనివాస్, రజాక్, ఉస్మాన్, లక్ష్మణ్, బేగం, సతీష్, నగేష్, వెంకన్న, సురేష్, బద్రి, లింగన్న, కిషన్, గాంధీ, వీరన్న, రవి, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## మాలల మహాసభను జయప్రదం చేయాలి

కురవి,అక్టోబర్24,(ప్రభాతవార్త):



ఎస్సి వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం నేడు భద్రాచలంలో ప్రారంభం కానున్న మాలల మహాసభను జయప్రదం చేయాలని మాల మహానాడు మండల అధ్యక్షుడు కామిండ్ల వీరన్న పిలుపునిచ్చారు. గురువారం స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట సంబందిత కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 25 నుండి డిసెంబర్ 1వరకు భద్రాచలం నుండి హైద్రాబాద్ వరకు జరిగే పాదయాత్రను విజయవంతం చేయాలన్నారు. వచ్చేనెల 2న ఎడ్జెర్ల, కురవి, మహబూబాబాద్‌లో జరిగే పాదయాత్రలో మాలలు అధికసంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శంకర్, ఆనందం, నాగరాజు, కృష్ణ, ఉపేందర్, నారాయణ, వీరభద్రం, రాజు, వీరన్న, నాగేశ్వర్‌రావు, రోశయ్య, శ్రీనివాస్, సహదేవ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డిటివోను కలసిన సేవాలాల్ నాయకురాళ్లు

మహబూబాబాద్,అక్టోబర్24,(ప్రభాతవార్త)

మహబూబాబాద్ జిల్లా డిటివోగా భద్రునాయక్ బాధ్యస్వీకరించిన నేపథ్యంలో గురువారం సేవాలాల్‌సేన మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు లకావత్ పద్మాబాయి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జిల్లా ప్రజలకు సేవలందించాలని కోరారు. ఆమె వెంట సేవాలాల్ సేన నాయకురాళ్లు దేవి, లక్ష్మి ఉన్నారు.



## కురవిలో మెగా వైద్యశిబిరం

కురవి,అక్టోబర్24,(ప్రభాతవార్త):

ధరణి సూపర్‌స్పెషాలిటి హస్పిటల్, మహబూబాబాద్ లయన్స్‌క్లబ్ వారు సంయుక్తంగా గురువారం కురవి మండలకేంద్రంలోని బొడ్రాయి వద్ద మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించారు. వైద్యశిబిరంలో ప్రముఖ గుండె వైద్యనిపుణులు డాక్టర్ బి.అశోక్‌కుమార్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ దీప్తిలు పాల్గొని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా బిపి, షుగర్, ఈసీజి పరీక్షలు నిర్వహించి మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు యాళ్ల మురళీధర్‌రెడ్డి, వైద్య నిపుణులు, వైద్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి

**నియోజకవర్గానికి రూ.140కోట్లు**

**కేటాయింపు : ప్రభుత్వ విఫ్,ఎమ్మెల్యే**

*నర్సింహులపేట, అక్టోబర్ 24, ప్రభాతవార్త*



స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ నాయకులు,కార్యకర్తలు సిద్ధం కావాలని ప్రభుత్వ విఫ్,స్థానిక ఎమ్మెల్యే డా.రామచంద్రునాయక్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో 54మంది కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం ముఖ్య కార్యకర్తల సమావేశం శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణ మండపంలో మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్ అధ్యక్షతన నిర్వహించగా,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ....కాంగ్రేస్ ప్రభుత్వం రాష్ట్రంలోని పేదప్రజలకు అనేక సంక్షేఊమ పథకాలను అమలు చేస్తుందన్నారు.కేసిఆర్ చేసిన అప్పులు 7లక్షల కోట్లు,పెండింగ్లో ఉన్న రూ.1.50వేల కోట్ల అప్పులను తీరుస్తూ అభివృద్ధికి అడుగులు వేస్తుందన్నారు.నియోజకవర్గాని 14కోట్ల ఎస్ఆర్ఈజిఎస్ నిధులతో అంతర్గత రొడ్లు,పాఠశాలల అభివృద్ధి కొరకు నిధులు కేటాయించామని,తండాల అభివృద్ధి కొరకు మరో 50కోట్ల నిధులు తీసుకొస్తామన్నారు.తెగిన చెరువులకు తాత్కాలిక మరమత్తులకు నిధులు కెటాయించి టెండర్లు పిలువామని తెలిపారు.ఈ నెలాకరు వరకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరి చేస్తామని, ఇప్పటికే 30వేల ఉద్యోగాలు ఇచ్చామని,డిఎస్సీ ద్వార 11వేల ఉద్యోగాలు ఇచ్చామని,మరో 6వేల ఉద్యోగ నియమకాలను చేపట్టనున్నామన్నారు.కాంగ్రేస్ ప్రభుత్వమంటేనె ఇచ్చిన హామీలను నెరవేర్చె ప్రభుత్వమన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు దస్రునాయక్,రాజశేఖర్,ఏకే ఖాన్, మల్లయ్య, లింగారెడ్డి, రజినికాంత్, రామకృష్ణ, రవీందర్,శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

## నూతన చర్చి మందిరానికి భూమిపూజ

*నర్సింహులపేట, అక్టోబర్ 24, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని అతిపురాతనమైన సిఎస్ఐ చర్చి మందిరానికి గురువారం భూమిపూజ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డోర్నకల్ బిషప్ కే పద్మారావు,విజయకుమారి హాజరై,సిఎస్ఐ చర్చి మందిరానికి భూమిపూజ నిర్వహించి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...డోర్నకల్ పరిధిలోని సిఎస్ఐ చర్చు నిర్మాణానికి రూ.15లక్షల మంజూరి చేశామని,త్వరగా పూర్తిచేసి మందిరం ప్రారంభోత్సవం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ల కమిటీ సభ్యులు,వివిధ క్రైస్తవ సంఘాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ,ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

*తొర్రూరు,అక్టోబర్ 24,ప్రభాతవార్త*



ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి నర్సి రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం డివిజన్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఐదు విడుతల డి.ఏ లను వెంటనే చెల్లించాలని,ఉద్యోగులు,ఉపాధ్యాయులకు సంబంధించిన జి.పి.ఎఫ్. టి.జి.ఎల్.ఐ,మెడికల్ వంటి బిల్లులు వెంటే చెల్లించాలని,కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలలో పనిచేయుచున్న కాంట్రాక్ట్ ఉపాధ్యాయులకు మినిమమ్ బేసిక్ వర్తింపజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ జిల్లా కోశాధికారి నాగ మల్లయ్య,మండల బాధ్యులు యాకయ్య,చైతన్య ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అదనపు ట్రాన్సుఫార్మర్ ఏర్పాటు : డిఈ విద్యుత్

*నెల్లికుదురు, అక్టోబర్ 24, ప్రభాతవార్త*



మండలంలోని ఆలేరు గ్రామంలోని ఎస్సి కాలనీలో రూ.2లక్షల 40వేల విలువైన అదనపు ట్రాన్సు ఫార్మర్ ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యుత్ ప్రజలకు అందచేస్తున్నట్లు తొర్రూరు విద్యుత్ డిఈ మధుసూదన్ తెలిపారు.ఈ మేరకు స్థానిక మునిగలవీడు సబ్‌స్టేషన్ విద్యుత్ ఏఈ బార్గవితో కలిసి గురువారం డిఈ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మండలంలోని నర్సింహులగూడెం శివారు సుందర్ తండాలో స్థానిక మునిగలవీడు సబ్‌స్టేషన్ ఏఈ బార్గవితో కలిసి పర్యటించి,విద్యుత్ మీటర్లు లేని వినియోగదారులు ప్రతి ఒక్కరు తప్పనిసరిగ్గా విద్యుత్ మీటర్లకు రూ.938 చెల్లించినట్లైయితే కొత్త మీటర్లను ప్రభుత్వమే అమర్చుతుందని,తద్వార ఫ్రీగా ప్రభుత్వం అందించే గృహలక్ష్మి పథకంలో బాగంగా 200 యూనిట్ల విద్యుత్‌ను అందచేయడం జరుగుతుందని తండావాసులకు అవగాహణ కల్పించి,తండా వాసులు విద్యుత్ మీటర్లు బిగించుకునేందుకు విద్యుత్ అధికారులకు సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సబ్‌స్టేషన్ సిబ్బంది,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొమురంభీ వర్ధంతి

*గంగారం,అక్టోబర్ 24, ప్రభాతవార్త*

ఆదివాసి ఉద్యోగసంఘం నాయకుల ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో మన్యం వీరుడు కొమురంభీ 84వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు.తొలుత మండల కేంద్రంలో బారీ ర్యాలీ నిర్వహించిన ఆదివాసి ఉద్యోగులు అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కోమురంభీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. ఏఎస్పీ ఉపాధ్యాక్షులు సువర్ణపాక పాపారావు, ఎంహెచ్ఎస్ఎచ్ఎం కల్తికాంతారావు,జిల్లా ఉద్యోగ సంఘం ఉపాధ్యక్షులు ముడిగ రాంచందర్,మండల అధ్యక్షులు మొలుకమ్ లక్ష్మినర్సు , తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర్కా యాధగిరి,మండల అధ్యక్షులు సువర్ణపాక రత్నం,ఉద్యోగ సంఘం నాయకులు ఎచ్ మహేందర్, సిఎచ్ శ్రీను, వెంకటేశ్వర్లు, సమ్మయ్య, రాంబాబు, సుధాకర్, వీరస్వామి ,శ్రీరాములు, సాంబయ్య,ఆనంద్,రణధీర్,రవి,భారత్ తదితరులు పాల్గొన్నారు.

## రెచ్చిపోతున్న ఇసుకాసూరులు

**రెవిన్యు అధికారులు నల్లబ్యాడ్జీలతో నిరసన**

*నెల్లికుదురు, అక్టోబర్ 24, ప్రభాతవార్త*

మండలంలోని ఆకేరువాగు వద్ద అక్రమ ఇసుక ట్రాక్టర్ల రవాణాను అరికట్టడానికి వెళ్ళిన తహశీల్దార్‌తోపాటు రెవిన్యు సిబ్బందిపై ఇసుకాసూరుడు అసభ్య పదజాలంతోపాటు దాడికి యత్నించిన విధానంను నిరసిస్తూ గురువారం మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు తహశీల్దార్ కోడిచింతల రాజు,డిటి,అర్ఐ పాషతోపాటు కార్యాలయం సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించిన నిరసన తెలిపారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ....ఆకేరువాగులో అక్రమ ఇసుక రవాణా జరుగుతుందనే సమాచారం మేరకు మొదట అర్ఐ,జూనియర్ అసిస్టెంట్‌తోపాటు సిబ్బందిని పంపించామని,కానీ ట్రాక్టర్లను నిలువరిందానికి వెళ్ళిన వారిపై అసభ్య పదజాలంతో దూషిస్తూ,దాడులకు సైతం పాల్పడే విధంగా ప్రవర్తిస్తున్నారని మా అధికారులు ఇచ్చిన సమాచారం మేరకు స్వయంగా తాము వెళ్ళగా యాకయ్య అనే వ్యక్తి సిబ్బందిపై ప్రవర్తించిన విధంగానే తనపై ప్రవర్తించడంతోపాటు దాడికికూడ వెనుకాడని విధంగా ప్రవర్తించిన వ్యక్తిపై స్థానిక పోలీస్‌స్టేషన్లో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశామని,అతనిపై చట్టపరంగా కఠిన శిక్షవేయాలన్నారు.ఈలాంటి చర్యల వలన అధికారులు బయపడరని అక్రమ ఇసుకను నియంత్రించేందుకు తాము చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## దూషించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

*నర్సింహులపేట, అక్టోబర్ 24, ప్రభాతవార్త*



నెల్లికుదురు తహశీల్దార్‌ను అకారణంగా దూషించిన అక్రమ ఇసుకాసురులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం నల్లబ్యాడ్జీలు ధరించి తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చొప్పడి నాగరాజు.డిటి సంజీవ,అఖిల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంటలకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

*ఇనుగుర్తి, అక్టోబర్ 24, ప్రభాతవార్త*



వచ్చే యాసంగి సీజన్లో రైతులకు యాసంగి పంటలకు నాణ్యమైన విత్తనాలు అందించాలని మహబూబాద్ డివిజన్ వ్యవసాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాస్‌రావు అన్నారు.గురువారం మండలంలోని చిన్ననాగారం గ్రామంలో ఏఈఓలు నిర్వహిస్తున్న పత్తి,మిర్చి,పసుపు పంటల నమోదును పరిశీలించి రైతులకు తగు సూచనలు,సలహాలు అందచేశారు.అనంతరం మండలంలోని పర్టిలైజర్ షాపుల్లో నిర్వాహకులు నిర్వహిస్తున్న పలు రికార్డులను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ బాస్కర్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేనివి

*నెల్లికుదురు, అక్టోబర్ 24, ప్రభాతవార్త*



విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేనివని స్థానిక ఎస్సై రమేష్‌బాబు అన్నారు.గురువారం ఎస్సై నేతృత్వంలో పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో బాగంగా గురువారం మండల కేంద్రంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలువురు పోలీసులు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## హామీలను విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

గూడూరు,అక్టోబర్24,(ప్రభాతవార్త):

మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందని మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ విమర్శించారు. గురువారం గూడూరు టీఆర్ఎస్ మండలశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపవాస దీక్ష శిబిరాన్ని సందర్శించి మాట్లాడుతూ మోసపూరిత మాటలతో రోజులు గడుపుతున్న కాంగ్రెస్ పెద్దలు టీఆర్ఎస్ అధినేతలు కేసీఆర్, కేటీఆర్‌లను ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడడం హాస్యాస్పదం అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందని ఈ రోజు ఆ పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో 29ను అమలు చేయడం అత్యంత దారుణమని వెంటనే రద్దు చేయాలన్నారు. కాంగ్రెస్ నాయకులు



ఇష్టంవచ్చినట్లు మాట్లాడడం మానుకొని ప్రజా సంక్షేమంపై దృష్టి పెట్టాలని హితవుపలికారు. రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు చేసి రైతు భరోసా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు వేం వెంకటకృష్ణారెడ్డి, నూకల సురేందర్‌తో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## నా భూమినీ కబ్జా చేశారు, ఇప్పించండి.

### -కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన బాధితుడు

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

మండల కేంద్రంలో బాధితుడు భిస్కాపాటి ఎల్లయ్య తనరడి భిస్కపాటి బాబు మాట్లాడుతూ.. సర్వే నెంబర్ 242/ఏ(0 28) గుంటలు అలాగే 242/బీ సర్వే నెంబర్లు 1 ఎకరా రెండు గుంటల వ్యవసాయ భూమిని గత 50 సంవత్సరాల నుండి భీమారం ప్రాంతంలో ప్రభుత్వం ఈనామి భూమి మా తాతలు ఇచ్చిన భూమిని వారసత్వంగా ఉన్నప్పటికీ కొందరు కబ్జాదారులు అనగా 2005-2006లో 1 బచ్చు ఆనందం 2008-2009లో కొప్పుల అన్నపూర్ణ పేర్ల మీద పట్టను మాసిన యజమానులు ఒక్కసారి ఖంగుతిని విద్దూరంగా ఉందని ప్రభుత్వం ఇచ్చిన భూమిని వారి పేరు మీద పట్టా ఇవ్వడం ఎందని అధికారులను విన్నవించగా కలెక్టర్, ఎమ్మార్వో సానుకూలంగా స్పందించారని, వీటి విషంపై గ్రీవెన్స్‌లో ఆర్టిఐ ప్రకారం సంబంధించిన పత్రాలు తీసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లానని బాధితుడు భిస్కపాటి ఎల్లయ్య తెలిపారు. కబ్జాకు గురైన భూమిని తవకు అప్పగించాలని, వారిపై చట్టరీత్య చర్య తీసుకోవాలని ప్రభుత్వాన్ని జిల్లా కలెక్టర్‌కు విన్నవించినట్లు వారు పత్రిక ద్వారా తెలియజేశారు.



## ఆసుపత్రులను సందర్శించిన జిల్లా వైద్యాధికారి

గూడూరు,అక్టోబర్24,(ప్రభాతవార్త):



గూడూరులోని పిహెచ్సిని, మండలంలోని ఐడియాపురం పిహెచ్సిని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. వైద్యాధికారులతో సమావేశం నిర్వహించి అన్ని జాతీయ కార్యక్రమాలకు సంబంధించిన అంశాలపై సమీక్షించారు. పిహెచ్సిలో నిర్వహించిన సమావేశంలో గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల్లోని పిహెచ్సిల పరిధిలోని గర్భిణీలు గూడూరు పిహెచ్సిలో ప్రసవం అయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, వైద్యాధికారులు వీరన్న, సుదీర్‌రెడ్డి, యమున, శ్రీకాంత్, మురళి, శివ, రాంబాబు, కొప్పు ప్రసాద్, సబ్ యూనిట్ ఫిసర్ రామకృష్ణ, సూపర్‌వైజర్లు, స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## వీసీని కలిసిన మందకృష్ణ మాదిగ

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 24 (ప్రభాతవార్త :



కేయూ నూతన వైస్‌ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డిని వైస్ ఛాన్సలర్ ఛాంబర్‌లో గురువారం సాయంత్రం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా బోకే అందించి శాలువాతో నూతన వైస్‌ఛాన్సలరన ప్రతాప్‌రెడ్డిని సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయం అభివృద్ధి పథంలో ముందుకు పోవాలని కోరారు. కార్యక్రమంలో పలువురు బోధనా, బోధనేతర ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేయూ వీసీ ప్రతాప్‌రెడ్డికి ఘనసన్మానం

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 24 (ప్రభాతవార్త :



కేయూ వీసీ ఆచార్య ప్రొ.కె.ప్రతాప్‌రెడ్డిని ప్రభుత్వ పాలనా, మానవ వనరుల నిర్వహణ విభాగాధిపతి ప్రొ.పెద్దమళ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఆకుతోట శ్రీనివాసులు, డాక్టర్ చీకటి శ్రీను, విభాగం పరిశోధకులు పాల్గొన్నారు.

## కంఠమహేశ్వరస్వామి గుడి నిర్మాణానికి విరాళం

కేసముద్రం, అక్టోబర్24,(ప్రభాతవార్త):



మండలంలోని ఇంటికన్నె గ్రామంలో కంఠమహేశ్వరస్వామి గుడి నిర్మాణానికి మండలంలోని ధనసరి మాజీ సర్పంచ్, సింగిల్‌విండో చైర్మన్ దంపతులు కొండ్రెడ్డి శ్రీవాణి, రవీందర్‌రెడ్డిలు రూ.12,216/- విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంఠమహేశ్వరస్వామి గుడి నిర్మాణం జరుగుతున్నట్లు తెలుసుకొని తమ వంతు సాయంగా ఈ మొత్తాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జగన్, వెంకటేష్, సందీప్, నరేష్ పాల్గొన్నారు.

## కేయూ వీసీకి శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్‌వీ బృందం

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 24 (ప్రభాతవార్త :




కేయూ నూతన ఉపకులపతిగా నియమితులైన ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ప్రొ.ప్రతాప్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి హార్థికశుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా విశ్వవిద్యాలయంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని వీసీని కోరారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్‌వీ నాయకులు జెట్టి రాజేందర్, బైరపాక ప్రశాంత్, డా.పాలమాకుల కొమురయ్య, మాచర్ల శరత్‌చంద్ర, డా.ఆరూరి రంజిత్, కందికొండ తిరుపతి, గొల్లపల్లి వీరు, కొనుకటి ప్రశాంత్, పిన్నింటి విజయ్‌కుమార్, రత్నం అశోక్, రోహిత్, ధర్మరాజు పాల్గొన్నారు.

## ఉచిత చేపపిల్లల పథకాన్ని సద్వినియోగం చేసుకున్న మత్స్యకారసంఘం

రాయపర్తి, అక్టోబరు 24 (ప్రభాతవార్త :



రాయపర్తి మండలంలోని రామచంద్ర చెరువులో రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకార కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీ పథకాన్ని సద్వినియోగం చేసుకొని వారి చెరువులో చేప పిల్లలు వదిలారు. మత్స్యకారుల అధ్యక్షులు కొమురయ్య మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి మత్స్యకార కుటుంబాలు బాగుచేయాలని ఉద్దేశంతో ఉచిత చేప పిల్లల పథకాన్ని మత్స్యకార సహకార సంఘాలకు అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి చెవ్వు యాకయ్య, సంఘం డైరెక్టర్లు ముద్రబోయిన వెంకన్న, పూన ప్రభాకర్, పూజారి సంతోష్, రాజాసాగర్, సైన్యం సభ్యులు వెంకన్న, నాగరాజు ఎల్లేశం, శ్రీనివాసు, కుమారు భిక్షం, నర్సయ్య, ఉప్పలయ్య, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## లేబర్ అధికారి కార్యాలయం ఏర్పాటు చేయాలి

కేసముద్రం,అక్టోబర్24,(ప్రభాతవార్త):

పారిశ్రామిక ప్రాంతంగా ఉండి వేలాదిమంది కార్మికులకు కేంద్రంగా ఉన్న కేసముద్రంలో సహాయ లేబర్ అధికారి కార్యాలయాన్ని ప్రారంభించాలని సిపిఎం మండల కమిటీ డిమాండ్ చేశారు. ఈ మేరకు మండలకేంద్రంలోని మహాత్మ జ్యోతిరావుపూలే సెంటర్‌లో ఆ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిరసన వ్యక్తం చేశారు. కేసముద్రానికి 35కిలోమీటర్ల దూరంలో తొర్రూరు లేబర్ కార్యాలయం ఉండడం కారణంగా కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కేసముద్రంలో సహాయ లేబర్ అధికారి కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోడెం వెంకటేశ్వర్లు, చాగంటి కిషన్, యాకుబ్‌రెడ్డి, శ్రీశైలం, సావిత్ర, జలంధర్, జయరాజు తదితరులు పాల్గొన్నారు.




## కేయూలో ఈనెల 28న క్విజ్ పోటీలు

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 24 (ప్రభాతవార్త :

2024 నేషనల్ సైన్స్ డే సందర్భంగా కేయూ క్యాంపస్ విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహిస్తున్నట్లు క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి.సురేష్‌లాల్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఇందులో భాగంగా ఈనెల 28వ తేదీ ఉదయం 10గంటల నుంచి 12గంటల మధ్య విశ్వవిద్యాలయ భౌతిక శాస్త్ర విభాగ సెమినార్ హాల్ క్యాంటిటేటివ్ అప్టిట్యూడ్‌టెస్ట్ నిర్వహిస్తున్నట్లు విద్యార్థులు హాజరు కావాలని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

# భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించాలి....

### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*





భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం మహాదేవపూర్ మండలం కాళేశ్వరం దేవాలయ కార్యనిర్వాహణాధికారి కార్యాలయంలో కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధిపై దేవదాయ, రెవెన్యూ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..గత నెలలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్, దేవాదాయ, పౌర సంబంధాల శాఖ కమీషనర్ హనుమంతరావులు దేవాలయ అభివృద్ధికి ప్రణాళికలు రూపకల్పనపై సమావేశం నిర్వహించి చేపట్టాల్సిన పనులపై దిశా నిర్దేశం చేశారని అట్టి సూచనలు మేరకు దేవాలయ అభివృద్ధికి రూపొందించిన ప్రణాళికలపై సమీక్షా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. గోదావరిలో భక్తులు పుణ్య స్నానాలు చేసి వదిలిన దుస్తులు గోదావరిలో వేయకుండా ప్రత్యేకంగా ప్లాస్టికన డ్రమ్ములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గోదావరి నది ఒడ్డున ఏర్పాటు చేసిన మరుగుదొడ్డి నుండి వ్యర్థాలు గోదావరిలోకి వదలకుండా చేపట్టనున్న పనులకు టెండర్ ప్రక్రియ పూర్తి చేసి తక్షణమే పనులు ప్రారంభించడానికి చర్యలు చేపట్టాలని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గోదావరి నది ఒడ్డున మహిళలు, పురుషులు పుణ్య స్థాన్నాలు ఆచరించెందుకు బట్టలు మార్చుకునేందుకు గదులు ఏర్పాటు చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. వచ్చే సంవత్సరం జరుగనున్న సరస్వతి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని భక్తులు వాహనాలు పార్కింగ్ చేయుటకు ప్రయివేటు స్థలాలను గుర్తించి వాహనాలు పార్కింగ్‌కు చర్యలు చేపట్టాలని తెలిపారు. 100 గదుల సత్రం నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా చేపట్టిన పనులు నత్తనడకన జరుగుతున్నాయని చాలా ప్రాధాన్యత ఉన్న పనులని వేగవంతం చేయాలని సూచించారు. దేవాలయంతో పాటు పరిసరాల్లో ఓమ్ నమోశివాయా శివ నామస్మరణ వినిపించేలా చర్యలు తీసుకోవాలని దేవాలయ అధికారులనే ఆదేశించారు. గోదావరి ఘాట్ వద్ద భక్తులకు 24 గంటలు సరఫరా అయ్యే జరిగేలా పనులను త్వరగా పూర్తి చేయాలని మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు గోదావరి ఘాట్ వద్ద పురుషులకు, మహిళలకు ప్రత్యేకంగా శాశ్వత ప్రాతిపదికన 20 మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టాలని మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయుటకు కార్యచరణలు సిద్ధం చేయాలని పర్యాటక శాఖ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గుండం చెరువును ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి చేయుటకు, సుందరీకరణకు ప్రతి పాదనలు అందించాలని సూచించారు. వ్యర్థాలు తరలింపుకు ప్రత్యేకంగా ట్రాక్టరన ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సిరంచ వెళ్లే గోదావరి వంతేనపై విద్యుత్ దీపాలు ఏర్పాటుకు విద్యుత్ శాఖ అధికారుల ద్వారా ప్రతిపాదనలు తయారు చేపిస్తామన్నారు. అంతకుముందు ఆలయ అభివృద్ధికి ఇంజనీరింగ్ అధికారులు తయారు చేసిన ప్రతిపాదనలు పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదావరి ఘాట్ వద్ద నిర్మించతలపెట్టిన భక్తులు బట్టలు మార్చుకునే గదులు, మరుగుదొడ్ల నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిపిఓ నారాయణరావు, పంచాయతీరాజ్ ఈఈ దిలీప్, ఆలయ కార్యనిర్వహణ అధికారి మారుతి, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, డిటి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శపాఠశాల అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

### -జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

పెండింగ్‌లో ఉన్న అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ భాషా అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులపైన ఎంపీడీవో, ఎంఈవో, ఇంజనీరింగన అధికారులతో మండలాల వారీగా అదనపు కలెక్టర పింకేష్‌కుమార్‌తో కలిసి కలెక్టర్ రివ్యూచేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. అలాగే పూర్తయిన పనులకు సంబంధించిన ఎంబీ రికార్డ్సను పక్కాగా ప్రిపేరన చేయాలన్నారు. అన్ని మండలాల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ కింద పూర్తిచేసిన పనులకు సంబంధించిన ఎంబీ రికార్డ్సను సంబంధిత ఏజెన్సీ వారు ఈ వారం రోజుల్లోపూర్తి చేసి నవంబర్ 10లోపు పంపించాలన్నారు. ఎంబీ రికార్డులు ఎంపీడీవో ద్వారా రావాలని, ఎంబీ రికార్డు పెండింగ్‌లో ఉండడానికి వీలులేదన్నారు. జిల్లాస్థాయి పరిశీలన బృందం ఎంపీడీఓ సమర్పించినటు వంటి రికార్డులు వాస్తవమా కాదా అని క్షేత్రస్థాయిలో వారు పరిశీలిస్తారన్నారు. మండలస్థాయిలో ఉన్నటువంటి ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్, ఎంపీడీవో, ఎంఈఓ ముగ్గురు సమన్వయంతో పనిచేసి సకాలంలో అన్నిపనులు పూర్తి చేయాలన్నారు. అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్‌ల పునఃనిర్మాణం పనులకు టెండర్‌పూర్తయ్యిందని, మండలాల వారీగా సంబంధిత కాంట్రాక్టర్లతో మాట్లాడి ఆర్ అండ్ బి పీఆర్ శాఖ అధికారులు రోడ్‌పనులను త్వరగా అయ్యేలా పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో మాధురి షా, డీఈవో కె.రాము, అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎంఈవోలు, ఇరిగేషన్ పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

### -వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్‌నాగరాజు

*పర్వతగిరి, అక్టోబర్ 24, ప్రభాతవార్త*

రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు రూ. 500 బోస్ ప్రకటించిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి నాగరాజు తెలిపారు. పర్వతగిరి మండల పరిధిలోని చౌటపల్లి గ్రామ ఐకెపి వసుందర గ్రామైక్య సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి నాగరాజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సన్న వడ్లకు మార్కెట్ ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందిస్తున్నట్లు దీని కోసం 25వేల కోట్ల నిధులను సమకూర్చినట్లు తెలిపారు. ఎలాంటి నిబంధనలు లేకుండా రైతులు ఎన్ని క్వింటాలు పండించిన 500 బోనస్




ఇవ్వనున్నట్లు వెల్లడించారు. రెండు రకాల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి దొడ్డు రకం, సన్నరకం వడ్లను వేరు వేరుగా కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం అమ్మిన రైతులకు రెండు, మూడు రోజులలో డబ్బులు జమ చేసేలా ఏర్పాటు చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే తెల్ల రేషన్ కార్డుదారులకు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణి చేసేందుకు ఏర్పాట్లు చేస్తుందని అన్నారు. అలాగే విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం, చేస్తోందని అన్నారు. అలాగే విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం, గురుకులాలకు సన్న బియ్యం అందించనున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే సన్న వడ్లకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రబుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే 18వేల కోట్ల రూపాయలు మాఫీ చేసినట్లు, మరో 3, 4 నెలలో మరో 12వేల కోట్ల రుణాలు మాఫీ చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని, ఆర్థిక వనరులను దృష్టిలో పెట్టుకొని రాజకీయ పార్టీలు మాట్లాడాలని సూచించారు. 43లక్షల మంది రైతులకు 31వేల కోట్ల రుణాలను మాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపల్లి దేవేంద్రరావు, స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షుడు గడ్డం జనార్ధన్, మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, మండల, గ్రామస్థాయి నాయకులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉండకుండా చర్యలు చేపట్టాలి

### -హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

*ప్రభాతవార్త-సుబేదారి:*

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉండకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను గురించి సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పనకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులలో ఏమైనా పెండింగ్ ఉన్నట్లయితే వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎంపిడివోలు, ఎంఈవోలు, ఏఈలు రెగ్యూలర్‌గా పాఠశాలలను సందర్శించి విద్యుత్, త్రాగునీటి సరఫరా, టాయిలెట్స్ నిర్మాణ పనులు పూర్తయ్యాయా లేదా అనేది తనిఖీ చేయాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన త్రాగునీటి సరఫరా, విద్యుత్, టాయిలెట్స్ నిర్మాణ పనులు ప్రతి పాఠశాలలో వంద శాతం పూర్తి కావాలన్నారు. అనవసరమైన పనులు కాకుండా ప్రాధాన్యత కలిగిన పనులను చేపట్టాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వంద శాతం ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం మెను ప్రకారం విద్యార్థులకు అందేలా ప్రధానోపాధ్యాయులకు ఎంఈవోలు తెలిజేయాలన్నారు. ఈ సమావేశంలో డీఈవో వాసంతి, జిల్లా పరిషత్ సీఈవో విద్యాలత, డీఆర్డివో నాగపద్మజ, సీపిఐ సత్యనారాయణరెడ్డి, ఆర్‌అండ్‌బి ఈఈ సురేష్‌బాబు, ఎంపిడివోలు పంచాయతీరాజ్ ఏఇలు ఇతర శాఖ అధికారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ చాతి ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే, కలెక్టర్

*ప్రభాతవార్త- సుబేదారి:*

హనుమకొండ కేయు క్రాస్ రోడ్డు సమీపంలోని ప్రభుత్వ ఛాతి క్షయ వ్యాదుల ఆసుపత్రిని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఓపీ విభాగంతో పాటు మేల్, ఫిమేల్ వార్డులు, ఆర్ఐసియూ, బ్రాంకోస్కోపీ రూమ్, సెమినార్ హాల్‌ను ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి సంబంధించి అందిస్తున్న వైద్య సేవలు, కావాల్సిన సదుపాయాలను గురించి ఎమ్మెల్యే, కలెక్టర్ ఆసుపత్రి ఇంచార్జి సూపరిండెంట్ డాక్టర్ సునీత వైద్యులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి భవనానికి పునరుద్దరణ చర్యలు ఇతర మరమ్మత్తు పనులు చేయించాలని పలు సదుపాయాలు కల్పించాలని వైద్యులు సిబ్బందిని కోరగా ఆసుపత్రి అభివృద్ధిని కావాల్సిన ప్రతిపాదనలు పంపించాలని ఎమ్మెల్యే కలెక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి లలితాదేవి, రెవిన్యూ డివిజనల్ అధికారి వెంకటేష్, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

